

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 8 నవంబర్ 2025 12 పేజీలు

సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


# డిజిటల్ అరెస్ట్



- సైబర్ మోసాల్లో తాజా ట్రిక్
- డిజిటల్ అరెస్టుల పేరిట దోపిడి
- పెరుగుతున్న సైబర్ మోసాలు
- అప్రమత్తతే...ఔషధం




**సూర్య ఉమ్మడి కరీంనగర్ ప్రతినిధి**

**డిజిటల్ ప్లాట్ ఫారమ్‌ల ద్వారా ప్రజలను భయానికి గురిచేసి డబ్బులు వసూలు చేయడం...ఇది కొత్త యుగంలోని "డిజిటల్ అరెస్ట్" ప్యాటర్న్. ఫోన్ లేదా వీడియో కాల్ ద్వారా మార్చి తెచ్చే ఇబ్బంది, తప్పుడు అధికారుల పేరుతో బెదిరింపు, అకౌంట్ ఫ్రాడ్‌లు, పాన్/ఆధార్ వివరాల బదులాట వంటి మోసాలు గత కొన్ని నెలల్లో గణనీయంగా పెరిగాయి. ప్రత్యేకంగా వృద్ధులు, విదేశాల్లో పనిచేసే వ్యక్తులు, ఒంటరి మహిళలు లక్ష్యంగా మారుతున్నట్లు ఫిర్యాదులు సూచిస్తున్నాయి.**

మోసగాళ్లు సాధారణంగా నిజమైన ఏజెన్సీల వైద్యం, పోలీస్ లేదా సైబర్ అధికారుల పేరులను వాడి వీడియో/ఆడియో కాల్ ద్వారా మందగిస్తారు.ఈ ప్రభావంతో బాధితులను ఇంటి నుంచి బయటకు అడుగుతే దాడి చేస్తారేమో అన్న భీతితో డబ్బు పంపించమని ఒప్పిస్తారు. ఎన్నారోజులుగా వికృతమైన సన్నివేశంలో బాధితులు తమ పొదుపు నిధులను నుంచే కోల్పోతున్నారు. సైబర్ నిపుణులు, పోలీసులు, స్థానిక అధికారులు వరుస హెచ్చరికలు చేస్తున్నారు. ఏదైనా కాల్ లేదా మెసేజ్ బెదిరింపుగా ఉంటే కాల్ కట్ చేయండి, డబ్బు పంపొద్దు, అకౌంట్ వివరాలు పంచుకోకండి, స్థానిక సైబర్ క్రైమ్ సెల్ లేదా 1930 (మిగతా 2లో)

## మీరు చూపిన క్రమశిక్షణే....

# మీ విజయానికి కారణం

- యూనివర్సిటీ ఛాన్సలర్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- ఘనంగా శాతవాహన యూనివర్సిటీ రెండో స్నాతకోత్సవ వేడుకలు
- 161 గోల్డ్ మెడల్స్, 25 పీహెచ్‌డీ పట్టాల ప్రదానం




**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రతి ఉదయం నుంచి ప్రతి పరీక్ష దాకా మీరు చూపిన క్రమశిక్షణే మీ విజయానికి కారణం" అని యూనివర్సిటీ ఛాన్సలర్,గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.శుక్రవారం శాతవాహన విశ్వవిద్యాలయం రెండో స్నాతకోత్సవ వేడుకలు కరీంనగర్‌లో ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ (మిగతా 2లో)

# రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు అభినందనలు
- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**సూర్య గోదావరిఖని**

పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సందర్శించి రోగులకు మంచి వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు, సిబ్బందికి అభినందనలు తెలిపారు.అక్టోబర్ మాసంలో 240 మంది గర్భిణీ స్త్రీలకు ప్రసవాలు నిర్వహించిన(మిగతా 2లో)

# ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

- సిద్ధమవుతున్న 64 లక్షల చీరలు
- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్
- ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తిని పరిశీలించిన 32 జిల్లా సమాఖ్యల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు



**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్రంలోని అన్ని మహిళా సంఘాల సభ్యులకు పంపిణీ చేసేందుకు ఇందిరా మహిళా శక్తి చీరలు(యూనిఫామ్స్) సిద్ధవుతున్నాయని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాల పంపిణీ చేసే ఇందిరా మహిళా శక్తి చీరల (యూనిఫామ్స్) ఉత్పత్తి ప్రక్రియ, ఇతర అంశాలను నేరుగా తెలుసుకునేందుకు(మిగతా 2లో)

# డిజిటల్ అరెస్ట్

(మొదటి పేజీ తరువాయి)

హెల్ప్‌లైన్‌లో వెంటనే ఫిర్యాదు చేయండి. నిజమైన అధికారులు ఎప్పుడూ వీడియో కాల్‌లో డబ్బు అడగరు... "ఆరెస్ట్" చేయాలని తెలియ జేస్తున్నారు.డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లు అభివృద్ధి చెందుతున్న కొద్దీ నేరాలకు కొత్త రూపాలు వస్తున్నాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండటం, చిన్న అప్రమత్తతే పెద్ద నష్టాన్ని తప్పించగలదని నిపుణులు సూచిస్తున్నారు.

**- డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి?**

డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించి ప్రజలను బెదిరించడం, పోలీసుల పేరుతో తప్పుడు కేసులు నమోదు అయ్యాయని నమ్మించి, ఇంటి నుంచి బయటకు రాకుండా చేస్తూ, డబ్బులు బలవంతంగా వసూలు చేయడయిఇదే డిజిటల్ అరెస్ట్.ఈ మోసాల్లో, నేరగాళ్లు తమను CBIఅధికారులు,సైబర్ క్రైమ్ అధికారులు, పోలీస్ ఇన్స్పెక్టర్లు,కస్టమ్స్/ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులుగాతమను పరిచయం చేస్తారు.

**- మోసగాళ్ల పని చేసే విధానం**

1. తప్పుడు వీడియో కాల్‌లు:
ఫేక్ కాల్ సెంటర్లనుంచి ప్రభుత్వ సంస్థల బ్యాక్‌డ్రాప్‌తో వీడియో కాల్ చేస్తారు.
2. పాన్/ఆధార్ నంబర్‌తో బెదిరింపు:
"మీ డాక్యుమెంట్లతో డ్రగ్స్/మనీ ల్యాండరింగ్ జరిగింది" అని భయపెడతారు.
3. వర్చువల్ అరెస్ట్:
"మీపై కేసు ఉంది..ఇంటి నుంచి బయటకు రావద్దు... వీడియో కాల్ ఆఫ్ చేయొద్దు" అని ఆదేశిస్తారు.
4. అకౌంట్ ఫ్రీజ్ పేరుతో వసూళ్లు:
"మీ పేరు క్లియర్ అవ్వాలంటే ధృవీకరణ కోసం డబ్బులు పంపాలి" అని బలవంతం చేస్తారు.
5. డబ్బుల బదిలీ:
బాధితులు భయంతో తమ మొత్తం పొదుపును పంపేస్తారు.

# మీరు చూపిన క్రమశిక్షణే మీ విజయానికి కారణం

(మొదటి పేజీ తరువాయి)



శాతవాహన విశ్వవిద్యాలయ చాన్సలర్ ప్రధాన అతిథిగా జిష్ణుదేవ్ వర్మ హాజరై విద్యార్థులకు పట్టాలు అందజేశారు.ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ "ఈ రోజు మీ కృషి, పట్టుదల, సహనం పరిపూర్ణ ఫలితాన్ని ఇస్తున్న శుభదినం. అకడమిక్ విజయాలు మాత్రమే కాదు, వ్యక్తిత్వ వికాసం కూడా నేటి విద్యలో కీలకమని గవర్నర్ పేర్కొన్నారు.డిజిటల్ యుగంలో విద్య భౌగోళిక హద్దులను, సామాజిక అడ్డంకులను దాటుతూ అందరికీ చేరుతోందని చెప్పారు. "నైపుణ్యం కొత్త శక్తి. నిరంతర విద్యే శాశ్వత విజయానికి మార్గం" అని సూచించారు.విశ్వవిద్యాలయ అభివృద్ధి దిశగా గవర్నర్ కీలక సూచనలు చేశారు. NAAC అక్రెడిటేషన్, NIRFర్యాంకులు సాధించడం ద్వారా మరింత గుర్తింపు, వనరులు, అవకాశాలు లభిస్తాయని తెలిపారు. సెమీ-రూరల్ ప్రాంతంలో ఉన్న సతవాహన విశ్వవి ద్యాలయం నాణ్యమైన విద్యకు కేంద్రంగా ఎదుగుతున్నదని ప్రశంసించారు.అనుభవాత్మక విద్య విద్యార్థుల్లో సృజనాత్మకత, సామాజిక బాధ్యత, సహకార భావాలను పెంపొందిస్తుందని గవర్నర్ పేర్కొన్నారు. "విజ్ఞానంతో పాటు విలు వలు జోడించినప్పుడే పూర్తి విద్య అవుతుంది. వివిధ రంగాల మధ్య అనుసంధానం అవసరయి అక్కడే నిజమైన జ్ఞానం ఉంద"ని చెప్పారు .గ్రామీణ నేపథ్య విద్యార్థుల పట్టుదలను ప్రత్యేకంగా అభినందిస్తూ – "నిజమైన ప్రతిభ సాధారణ మొదళ్ళలోనే విప్పుసొగసులు చూపు తుంది. తెలంగాణ భవిష్యత్తు మీ ఆవిష్కరణలు, మీ నిష్ఠలే తీర్చిదిద్దుతాయి" అని అన్నారు.డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం మాటలను ఉటంకిస్తూ %-% "విద్య మీకు ఎగరడానికి రెక్కలు ఇస్తుంది, మరింత ఎత్తుకు వెళ్లడానికి ధైర్యం ఇస్తుంది. మీ రెక్కలు అలసిపోకూడదు, మీ దారిలో సేవ ప్రకాశించాలి" అని విద్యార్థులకు ఆశీస్సులు అందించారు.ధైర్యం, క్రమశిక్షణ,



దయ, జిజ్ఞాసుఈ నాలుగు విలువలు జీవితాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చుతాయని గవర్నర్ తెలిపారు.కార్యక్షైరమంలో హైదరాబాద్ విశ్వవి ద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ బి.జే.రావు మాట్లాడుతూ 2008లో స్థాపించబడిన శాతవా హన విశ్వవిద్యాలయం తక్కువకాలంలోనే ఉత్తర తెలంగాణలో ఉన్నత విద్యకు కీలక కేంద్రంగా ఎదిగిందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు, ఆర్థిక-సామాజికంగా వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన విద్య అందించాలన్న ఈ విశ్వవిద్యాలయ లక్ష్యం మార్పు, సాధికారతకు మార్గం చూపుతుందని చెప్పారు.శాతవాహన



వంశం పేరును కలిగిన ఈ విశ్వవిద్యాలయం ప్రాంతీయ సంస్కృతి, జ్ఞాన పరంపర, మేధో వికాసానికి ప్రతీకగా నిలుస్తోందని ప్రొఫెసర్ రావు అభివర్ణించారు. సమాజంతో అనుసంధానం, విద్యా నాణ్యత, సేవాభావం ఈ విశ్వవిద్యాలయ ప్రయాణాన్ని ప్రత్యేకంగా నిలబెట్టాయని పేర్కొన్నారు. శాతవాహన విశ్వవిద్యాలయం చూపుతున్న చైతన్యం, దిశ, ధ్యేయం అభినందనీయమని ప్రొఫెసర్ రావు అన్నారు. నాయకత్వం, బోధనా సిబ్బంది, విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ ఉమేష్‌కుమార్ కూడా ప్రసంగించారు. వీరి ప్రసంగాలకు ముందుగా వర్సిటీ పరిధిలో ఆయా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 161మంది విద్యార్థులకు బంగారు పతకాలు, 25మంది పీహెచ్‌డీ విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సిలర్ జె.బి.రావు, శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సిలర్ యు.ఉమేష్ కుమార్, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లి విరిసిన దేశభక్తి

## - ప్రతి చోట వందేమాతరం


సూర్య, హుజురాబాద్



వందేమాతర గీతం 150వ వార్షికోత్సవంను పురస్కరించుకొని శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాల్లో, ముఖ్యమైన ప్రాంతాల్లో ప్రజలు వందేమాతర గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. దేశ స్వాతంత్రం కోసం బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం అప్పటి ప్రజల్లో స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తినింపగా, ఆ గీతం ప్రారంభమై 150వ సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా ప్రభుత్వం ఏడాది పాటు వందేమాతరం ఉత్సవాలు నిర్వహించాలని సంకల్పించింది. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాం శాలలో, కళాశాలలో, ప్రభుత్వ కార్యాలయాలు, నాగార్జున డైరీ, ఇతర ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పిల్లలు తమ తమ ఆవం ణలో వందేమాతర గీతాన్ని సామూహికంగా ఆలపించారు. ఈ కార్యక్ర మంలో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, ఎంఈఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు, ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్

సూర్య కరీంనగర్



ఇటీవల కరీంనగర్ అర్బన్ బ్యాంక్ చైర్మన్‌గా ఎన్నికైన కర్ర రాజశేఖర్ శు క్రవారం జిల్లాకు చెందిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి కర్ర రాజశేఖర్ కి శుభాకాంక్షలు తెలిపి అభినందించగా,కర్ర రాజశేఖర్ బ్యాంకు అభివృద్ధి కార్యాచరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా,వినియోగదారులకు, ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించాలని వారి విశ్వాసం మేరకు పని చేయాలని, బ్యాంకు అభివృద్ధికి ప్రభుత్వం పక్షాన పూర్తిగా సహకరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు అని తెలిపినారు.

# రోగుల నుంచి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సందర్భాన్ని పురస్కరించుకొని ఆసుపత్రి సూపరింటెండెంట్, వైద్య అధికారులు, ఆసుపత్రి గైనకాలజిస్టులు, ఓపి సిబ్బందిని కలెక్టర్ సన్మానించారు. రోగులకు ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. చిన్నపిల్లల వైద్య చికిత్స నిమిత్తం అవసరమైన పరికరాలకు నిధులు సమకూర్చడం జరుగుతుందని, అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఆసుపత్రి లోని ఔట్ సోర్సింగ్ సిబ్బంది సమయ పాలన తప్పనిసరిగా పాటించాలని, రోగుల నుంచి ఎట్టి పరిస్థితుల్లో డబ్బులు తీసుకోవడానికి వీలు లేదని, డబ్బులు డిమాండ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పని చేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఐడీ కార్డులు జారీ చేయాలని సూపరింటెండెంట్ కు ఆదేశించారు. ఆసుపత్రి సెక్యూరిటీ వారు పేషేంట్ లతో , పేషేంట్ సహాయకులతో అమర్యాదగా ప్రవర్తిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఈ పద్ధతి మార్చుకోవాలని చెప్పారు. కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెం డెంట్ డాక్టర్ దయాల్ సింగ్, వైద్య కళాశాల(సిమ్స్) ప్రిన్సిపాల్ డాక్టర్ గడ్డం నరేందర్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ అరుణ, డాక్టర్ రాజు తదితరులతో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఇందిరా మహిళాశక్తి చీరలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలోని 32 జిల్లాల నుంచి జిల్లా సమాఖ్య అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు జిల్లాకు రాగా, వారితో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ఇందిరా మహిళా శక్తి కింద మహిళలకు చీరలు అందజేయడంతో ఇటు సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలోని వేలాది మందికి ఉపాధి దొరుకుతుందని వెల్లడించారు. వస్త్ర పరిశ్రమకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు. కార్మికులు ఎంతో నైపుణ్యంతో చీరలు నేస్తారని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేశామని తెలిపారు.మహిళలు ఆర్థికంగా వృద్ధి చెందితే తమ కుటుంబంతోపాటు సమాజ అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతి పథకంలో మహిళలను భాగస్వామ్యులను చేస్తుందని వెల్లడించారు. ప్రతి ఎస్ హెచ్ జీ మహిళా రుణాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి మహిళా ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించి, మిగతా వారికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

**-వస్త్ర ఉత్పత్తి పరిశీలన**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వెంకట్రావునగర్ లోని మరమగ్గాల యూనిట్, గీతానగర్ లోని ప్రాసెసింగ్ యూనిట్, వ్యవసాయ మార్కెట్ యార్డు గోదాంను పరిశీలించారు. ఇందిరా మహిళా శక్తి మరమగ్గాల పై సిద్ధం అవుతున్న చీరలను ఇంచార్జి కలెక్టర్, ఆయా జిల్లాల మహిళా సంఘాల బాధ్యులు నేరుగా పరిశీలించారు. దారం నుంచి చీరల తయారయ్యే విధానాన్ని చూసి, దాని వివరాలను కార్మికులు, యజమానులను మహిళలు అడిగి తెలుసుకున్నారు. తాము వివిధ రకాల చీరలు కొనుగోలు చేసి వినియోగిస్తామని, మొదటి సారి వాటి తయారీ ప్రక్రియ, ఇతర దశలు, ప్యాకింగ్, గోడౌన్ ను నేరుగా చూసే అవకాశం వచ్చిందని తెలిపారు. కార్మికుల నైపుణ్యం, తయారీ విధానంపై అవగాహన వచ్చిందని పేర్కొ న్నారు. ఎంతో నాణ్యతతో ఇందిరా మహిళా శక్తి చీరలు సిద్ధమవుతున్నాయ ని వివరించారు.కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, చేనేత జౌళి శాఖ జేడీ వెంకటేశ్వర్ రావు, డీఆర్డీఓ శేషాద్రి, అదనపు డీఆర్డీఓ శ్రీనివాస్,చేనేత జౌళిశాఖ ఏడీ రాఘవరావు పాల్గొన్నారు.

# వీణవంక జెడ్పీహెచ్ఎస్‌లో మండల స్థాయి విద్యా పోటీలు

సూర్య, వీణవంక



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వీణవంకలో శుక్రవారం టీ సాట్, ప్రధానోపాధ్యాయుల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో మండల స్థాయి క్విజ్, వ్యాస రచన, ఉప న్యాస పోటీలు ఘనంగా నిర్వహిం చబడ్డాయి. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థిని, విద్యార్థులు ఉత్సాహంగా ఈ పోటీలలో పాల్గొన్నారు. క్విజ్ పోటీలలో మొదటి పది స్థానాలు, అలాగే వ్యాస రచన, ఉపన్యాస పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజ శారు. ప్రతి విభాగంలో మొదటి స్థానం సాధించిన విజేతలకు ప్రత్యేకంగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ పోటీలలో మొదటి స్థానం సాధిం చిన విద్యార్థులకు జిల్లా స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం లభించింది. ?ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధి కారిణి ఎస్. శోభారాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, జడ్జిగా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మోయిస్ బేగ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

# లక్ష్యంపై దృష్టి సారించి... ముందుకు వెళ్లాలి...

**- మంచిగా చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి**

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

యువత ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని ముందుకు సాగాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని 29వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి యువజన ఉత్సవాలు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని రాజీవ్ నగర్ మినీ స్టేడియంలో జిల్లాస్థాయి యువజనో త్సవాల కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. విద్యార్థులు, యువత స్వామి వివేకానందుని సందేశాలను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. సోషల్



మీడియాను అవసరం మేరకు వాడాలని సూచించారు. పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపి రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ కళాశాలల యువతీ యువకులు, కళాకారులు, వివిధ కళా బృందాలు పాల్గొన్నాయి. జానపద నృత్యాలు బృందం, జానపద గేయాలు జానపద గేయాలు బృందం, కథా రచన, పద్య రచన, కవిత్వం, చిత్రలేఖనం, వకృత్వం పోటీ నూతన ఆవిష్కరణలు/ఇన్నోవేషన్ ఎగ్జిబిషన్ ఆఫ్ సైన్స్ మేళ వంటి పోటీలు నిర్వహించగా, దాదాపు 400 మంది యువతీ యువకులు, కళాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి ఏ రాందాస్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# న్యాయ సేవాధికర సంస్థ సేవలను వినియోగించుకోవాలి

**- సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**




ఉచిత న్యాయ సహాయం కోసం న్యాయ సేవాధికార సంస్థను వినియోగించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికర సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ అన్నారు. శుక్రవారం సిరిసిల్ల పట్టణంలోని లహరి గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో న్యాయ సేవల దినోత్సవంను పురస్కరించుకొని న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా రాధిక జైస్వాల్ మాట్లాడుతూ సమస్యలను శాంతియుతంగా, త్వరితంగా పరిష్కరించుకోవడానికి అవసరమైన వారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సహాయాన్ని అందజేస్తుందన్నారు. లీగల్ సర్వీసెస్ అథారిటీస్ యాక్ట్ 1987 అమల్లోకి వచ్చిన రోజు సందర్భంగా, పేద, వెనుకబడిన వర్గాల ప్రజలకు ఉచిత న్యాయ సేవలు అందించడంలో న్యాయ సేవా సంస్థల పాత్రను వివరించారు. ఉచిత న్యాయ సహాయం కోసం జిల్లా కోర్టు సముదాయంలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయాన్ని లేదా హెల్ప్‌లైన్ నంబర్ 15100ను సంప్రదించవచ్చని తెలిపారు. పట్టణంలోని ఉన్నత పాఠశాల విద్యార్థుల ప్రయోజనాల కోసం న్యాయవాదులు చెక్కిళ్ళ మహేష్ గౌడ్, హైదరాబాద్‌కి చెందిన వక్తలు ఎం.వెంకట్ రెడ్డి,బి.నాగార్జున్, డాక్టర్ ఎంజివి సీతాపతి, కె.నాగరాజు,ఎస్. గమనంల సమన్వయంతో ఒక రోజు సెమినార్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. క్లాస్ రూమ్ డైనమిక్స్, విద్యార్థులు, ఉపాధ్యాయుల సాధికారత కోసం అధ్యయన నైపుణ్యాల సెషన్ గురించి పిల్లలకు వివరించారు. విద్యార్థులు కార్యక్రమాన్ని ప్రారంభించే ముందు ప్రార్థనగా వందేమాతర గీతం ఆలపించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ డి.చంద్రయ్య, ఆర్డీఓ సిహెచ్.వెంకటేశ్వర్లు, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులుజె.శ్రీనివాసరావు, ఎంఈఓ. డి.రఘుపతి, జి.పి. కళ్యాణ్ చక్రవర్తి, పి.పి. పి.శ్రీనివాస్, ప్రైవేట్ స్కూల్స్ టౌన్ ప్రెసిడెంట్ వై.శ్రీనివాస్, లోక్ అదాలత్ సభ్యులు సిహెచ్. భాస్కర్, ఆడేపు వేణు తదితరులు హాజరై విద్యార్థులకు తమ సలహాలను అందించారు.

## విద్యార్థుల ఆరోగ్య ఎదుగుదలకు 'గుడ్డు' మేలు

**- మండల విద్యాధికారి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్**

**- కందికట్కూరు రైలు"బడి"లో ఘనంగా ఎగ్ డే కార్యక్రమం**

**సూర్య, ఇల్లంతకుంట**




మండలం లోని కందికట్కూరు రైలు 'బడి' ప్రాథమిక పాఠశాలలో ఎగ్ డే కార్యక్రమాన్ని ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సి హెచ్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆహారంలో గుడ్డు తినడం వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. ఇందులో మాంసకృత్తులు ప్రోటీన్ అత్యవసరమైన తొమ్మిది అమినో ఆమ్లాలు బి కాంప్లెక్స్ విటమిన్లు డి విటమిన్ ఖనిజాలు దండిగా ఉంటాయని తెలిపారు. ప్రతిరోజు గుడ్డు తినడం వల్ల కణాల పనితీరు వాటి ఎదుగుదల మెరుగైతుందని, గుడ్డులో ఉన్నటువంటి పచ్చసొనలోని ఐరన్ మన శరీరం తేలికగా గ్రహించడానికి అనువుగా ఉంటుందన్నారు. రోజుకు ఒక గుడ్డు తినేవారిలో పక్షపాతం ముప్పు 12 శాతం వరకు తగ్గుతున్నట్లు ఒక పరిశోధనలో వెల్లడైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ఏఎన్ఎం రాజవ్వ,ఆశా కార్యకర్తలు లక్ష్మీ, యేసు మని, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మా వృద్ధులకు దినసరి వినియోగ వస్తువుల కిట్ల వితరణ

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అభాగ్యుల అనాథ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ప్రతి దినం వృద్ధులకు అవసరమైన వస్తువుల కిట్లను చీకోడు గ్రామానికి చెందిన సాయబు గారి నారా గౌడ్ కాంట్రాక్టర్ వృద్ధులకు కిట్లను వితరణ చేశారు. ఉదయం అల్పాహారం పండ్లు పంపిణీ చేస్తూ... అన్ని సేవల కన్నా వృద్ధుల సేవ చాలా పవిత్రమై నదని, కష్టమైనదని ఇలాంటి సేవ చేయడం అందరికీ సాధ్యం కాదని ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత నర్సయ్య గౌడ్ ఆశ్రమమును స్వచ్ఛందంగా నడుపుతున్నందుకు అభినందించారు. ఈ కార్యక్రమంలో బంగ్లా సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాలలో వందేమాతరం గీతాలాపన

**సూర్య సిరిసిల్ల టౌన్**





దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సిరిసిల్ల ప్రభుత్వ బాలికల హైస్కూల్ గీతా నగర్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వందేమాతరం గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక గీతాలాపన చేపట్టారు. విద్యార్థులంతా జాతీయ జెండాకు వందనం చేస్తూ వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశ సమైక్యత ఉట్టిపడేలా గీతాలాపన చేపట్టారు.

## వందేమాతరం గేయానికి 150 ఏళ్ళు

**సూర్య గంభీరావుపేట**



భారత దేశ స్వాతంత్ర సమరంలో జాతిని జాగృతం చేసిన వందే మాతరం గేయానికి నేటితో 150 ఏళ్ళు నిండాయి. ప్రభుత్వ ఆదేశానుసారం, గంభీరావుపేట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలతో పాటు మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు విద్యాసంస్థలలో వందేమాతరం జాతీయ గీతాలాపన చేశారు.

## అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

**- కేసు నమోదు చేసిన ఎస్ఐ రమాకాంత్**

**సూర్య బోయినపల్లి**



శుక్రవారం ఉదయం 10:30 గంటల సమయంలో బోయినపల్లిలో రామాలయం సమీపంలో పిడిఎస్ బియ్యం అక్రమంగా రవాణా చేస్తున్న ఇద్దరిని బోయినపల్లి పోలీసులు పట్టుకున్నారు. నిందితులు కోట పొచయ్య, నల్లగొండ రాకేష్, తక్కువ ధరకు పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి నిల్వ ఉంచి అమ్ముతున్నట్లు ఒప్పుకున్నారు. సుమారు 4 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం,ఎక్స్‌ఎల్ మోపెడ్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ పిడిఎస్ బియ్యం రవాణా, అమ్మకానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్.ఐ రమాకాంత్ హెచ్చరించారు.

## విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్లలో నూతనంగా నిర్మాణమైన శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయలో విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతుండగా శుక్రవారం ఆదివాసాంగ హోమము, రుద్ర హోమము, దుర్గా హోమము నిర్వహించారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని బివై నగర్‌లో నూతనంగా నిర్మాణం చేపట్టిన శ్రీ వరసిద్ధి వినాయక దేవాలయ విగ్రహ పంచకుండాత్మక సహిత త్రయాత్నిక ప్రతిష్ట మహోత్సవ వేడుకలు రెండవ రోజు ఘనంగా సాగాయి. వేదమూర్తులైన పద్మోత్తముల సమక్షంలో ఆలయ ఆవరణలో గణపతి పూజ,స్థాపిత దేవత పూజలు, క్షీరాధివాసం, మూల మంత్ర హవనం,లక్ష్మీ గణపతి హోమం, ఆదివాసాంగ హోమము,రుద్ర హోమము, దుర్గా హోమము ఘనంగా నిర్వహించారు. భక్తులు ఈ యజ్ఞంలో కూర్చుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. నేడు ఉదయం 10 గంటలకు విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా జరగనున్నాయి.



# సామూహిక వందేమాతరం గీతాలాపన

## - పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సామూహిక వందేమాతర గీతాలపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తెలిపారు. శుక్రవారం వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నేపథ్యంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన సామూహిక వందేమాతరం గీతాలాపన కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్లత అదనపు కలెక్టర్ స్థానిక సంస్థల బి రాజ గౌడ్తో కలిసి పాల్గొ



న్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో కోట్ల మంది భారతీయులకు స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్ళ పూర్తయ్యాయని అదనపు కలెక్టర్ తెలిపారు. వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు నిండిన నేపథ్యంలో భారత ప్రభుత్వం వందేమాతరం స్మారక నాణేన్ని విడుదల చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలో సామూహికంగా వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పాలనాధికారి హకీమ్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

## - టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహారావు

**సూర్య జగిత్యాల అర్బన్**

రాష్ట్రములో సీనియర్ సిటిజెన్స్ హక్కుల పరిరక్షణకు, సమస్యల పరిష్కారానికి సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలని టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయంలో 10వ జిల్లా సర్వ సభ్యుల ప్రతినిధి మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికయిన జిల్లా కార్యనిర్వాహక కమిటీని ప్రమాణ స్వీకారం చేయించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 46 మంది సీనియర్ సిటిజెన్లను సన్మానించారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షు



లుగా హరి అశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా గౌరీశెట్టి విశ్వనాథము,ఉపాధ్యక్షులుగా బొల్లం విజయ్, పూసాల అశోక్ రావు, కోశాధికారిగా వెల్ముల ప్రకాష్ రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొబ్బటి కరుణ, సంయుక్త కార్యదర్శులుగా దిండిాల విఠల్, ఎం.డి. యాకూబ్, కార్యవర్గ సభ్యులుగా రాజ్ గోపాల్ చారి,కే. గంగాధర్, దుబ్బెశం, స్వామి, గంగారెడ్డి, బాపురెడ్డి, నాయిని సంజీవరావ్, తదితరులు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన నర్సింహా రావు మాట్లాడు తూ సీనియర్ సిటిజెన్స్ కోసం ప్రత్యేకంగా శాఖ ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ బస్సుల్లో 50 శాతం రాయితీ ఇవ్వాలని,హెల్ప్ లైన్ ను ప్రభుత్వమే నిర్వహించాలని తదితర 10డిమాండ్లను పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలను కోరారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్య నారాయణ చౌదరి, కోశాది కారి తోట గ్యానేశ్వర్, నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జీ.ఆర్.దేశాయ్, పి.సీ.హన్మంత్ రెడ్డి, జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి డివిజన్ల, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణ సమస్యలపై బీజెపి నాయకుల రాస్తారోకో నిరసన

**సూర్య,రాయికల్**

రాయికల్ మున్సిపల్ పట్టణంలోని వీధి కుక్కల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులకి,అలాగే మురికి కాలువలు,రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని నిరసిస్తూ బీజేపీ నాయకులు మున్సిపల్ కార్యాలయం ముందు రోడ్డుపై ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వీధి కుక్కల వల్ల తీవ్ర ఇబ్రబందులకు గురవుతున్నారని,ప్రాణభయంతో ఆందోళన చెందుతున్నారని,రోజురోజుకి కుక్కలు వేల సంఖ్యలో పెరగడం వలన పాదచారులను ముఖ్యంగా చిన్నపిల్లలను ఇటీవల పట్టణంలోని వివిధ వార్డులలో 35 మందికి పైగా కుక్క కాటుకు గురి అయినారనీ వాపోయారు. ఈ కుక్కల వలన రేబిస్ వ్యాధులు సోకి పట్టణ ప్రజలు హాస్పిటల్ బాట పట్టాల్సి వస్తోందని పలుమార్లు



అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన స్పందించకపోగా అధికారుల అలసత్వంతో పట్టణంలోని సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయని అన్నారు. ప్రజలు అనేక సమస్యలతో బాధపడుతున్నారని మున్సిపల్ అధికారులకి విన్నవించినా స్పందన లేదని, అధికార పార్టీ నిర్లక్ష్యంతో ప్రజలకు రక్షణ లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాలనను గాలికి వదిలేయడంతో మున్సిపల్ అధికారుల అవగాహన లేమితో ప్రజల సమస్యలు ఎక్కడికి అక్కడే ఉన్నాయని పట్టణంలోని వివిధ వార్డుల సమస్యలను మున్సిపల్ అధికారుల ముందు ఉంచి భారతీయ జనతా పార్టీ రాయికల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ ఆఫీస్ ముందు జగిత్యాల ప్రధాన రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీజేపి అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి,ప్రధాన కార్యదర్శులు కునారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు ఎల్లాగౌడ్,అల్లె నర్సయ్య, బీజేపి నాయకులు కల్లెడ ధర్మపురి, సామల్ల సతీష్, బొడుగం శ్రీకాంత్,దాసరి రవి,అందె శంకర్, బూర్ల గోపి, శ్రీగద్దె సుమన్, మచ్చ శంకర్, మచ్చ గంగరాజం,వాసం నర్సయ్య,మామిడాల రాజేష్,కాయితి గంగాధర్, లచ్చన్న,పరాంకుశం వెంకటాద్రి,తాటిపాముల రాజశేఖర్,సాయి కుమార్, ఐటి సెల్ కన్వీనర్ కట్కం కిషోర్, కార్యకర్తలు,పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు తాటిపెల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని ఎంపిక

**సూర్య మల్యాల**



ఇటీవల హన్మాజీపేటలో జరిగిన ఎస్.జి.ఎఫ్. ఉమ్మడి కరీంనగర్ యు-17 కబడ్డి అమ్మాయిల విభాగం పోటీలలో మాంచి ప్రతిభా కనబరిచి మానషా ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాకలో జరిగే రాష్ట్ర స్థాయి పాఠశాల అండర్ 17 కబడ్డి పోటీలకు తాటిపల్లి గురుకుల పాఠశాల విద్యార్థిని B. మనిషా ఎంపికైనట్లు ప్రిన్సిపల్ మానస, పి.ఇ.టి. మధులిక తెలిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, రాష్ట్ర స్థాయికి ఎంపికైన మనీషాను, పి.ఇ.టి. మధులికను అభినందించారు.

# ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన కార్యక్రమం

**సూర్య కొడిమ్యాల**



ప్రభుత్వ జూని యర్ కళాశాల ఎన్ఎస్-ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వందేమా తర గీతాలాపన కార్యక్రమమును ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి, కళాశాల ప్రిన్సిపల్ కే వేణు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దేశ భక్తిని పెంచుకోవాలని, దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.భాస్కర్,కళాశాల అధ్యాపకులు జైపాల్ రెడ్డి,ప్రమోద్, బాలకృష్ణ రెడ్డి,జయశీల, అనిల్, తిరుపతి, సుమన్, శ్యాం కుమార్, దీక్షిత, NSS వాలంటీర్స్, విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి కరాటే పోటీల బ్రోచర్ ఆవిష్కరించిన సినీహీరో సుమన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



పవన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో డిసెంబర్ 7న జగిత్యాల పట్టణంలోని పొన్నాల గార్డెన్లో నిర్వహించనున్న 2వ రాష్ట్ర స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్-2025 పోటీల బ్రోచర్ ను కరీంనగర్ లోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ప్రముఖ సినీ హీరో & కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ చేతుల మీదుగా ఆవిష్కరించారని స్పోర్ట్స్ కరాటే జగిత్యాల జిల్లా అధ్యక్షులు మ్రరిపెల్లి శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ చీఫ్ ఆర్గనైజర్ ఆరుముల్ల పవన్,జగిత్యాల కరాటే ఛైర్మెన్ మ్రరిపెల్లి లింగయ్య, సీనియర్ కరాటే మాస్టర్ తిరుమల నరేష్, కో ఆర్గనైజర్ కాంబ్లె గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పతకం సాధించిన రామకృష్ణ విద్యార్థిని

**సూర్య జగిత్యాల టౌన్**

కరీంనగర్లో జరిగిన శాతవాహన యూనివర్సిటీ ద్వితీయ స్నాతకోత్సవంలో జగిత్యాల రామకృష్ణ డిగ్రీ అండ్ పీజీ కళాశాలకు చెందిన విద్యార్థిని జే. సంగీత ఎం.ఏ తెలుగులో అత్యధిక మార్కులు సాధించి రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా బంగారు



పతకాన్ని స్వీకరించింది. కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ యు. ఉమేష్ కుమార్, సెంట్రల్ వర్సిటీ వైస్ చాన్సలర్ ఆచార్య బీ.జే.రావు, జే.సంగీతను అభినందించారు. కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కరస్పాండెంట్ యాద రామకృష్ణ బంగారు పతకం సాధించిన విద్యార్థిని జే.సంగీతను ప్రత్యేకంగా అభినందించారు. గతంలో కాకతీయ యూనివర్సిటీ నుండి కూడా రామకృష్ణ విద్యార్థులు బంగారు పథకాలు సాధించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పల్లెర్ల నరేష్, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, సిబ్బంది పాల్గొని సంగీతను అభినందించారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతరం గీతాలపన

**సూర్య సారంగపూర్**

సారంగాపూర్ మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం వందేమాత




రం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పిలుపుమేరకు ప్రభుత్వ కార్యాలయాల్లో వందేమాతరం గేయం ఆలపించారు. 150 సంవత్సరాలు వందేమాతరం గేయం రచించిన సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో గీతాన్ని ఆలపించినట్లు తహసిల్దార్ వహీదుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చౌడారం గంగాధర్, మండల రెవెన్యూ పరిశీలకులు వడ్డేపల్లి వెంకటేశం, సూపరిండెంట్ కృష్ణారెడ్డి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణం భూమి పూజ

**సూర్య, రాయికల్**

మండలంలోని వడ్డే లింగాపూర్ గ్రామంలో నూతన హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం గ్రామస్థులు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా పురోహితులు చెరుకు మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో పూజ కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో యాచామనేని మునిందర్ రావ్ సరళ, తాజా మాజీ సర్పంచ్ పాలకుర్తి రవి గౌడ్, మధు యాదవ్, నాగుల రాజేశం, అనుపురం మురళీ, సత్తెన్న బద్దం లింగారెడ్డి,గడ్డం రాజారెడ్డి, యాచమనేని సత్యం రావ్,వేణు, రాజు, మహేష్, రవి,రాజేశం, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

# దారి మైసమ్మ గుళ్ళు కూల్చివేత పై భక్తులు, హిందూ సంఘాల కన్నెర్ర

**-బల్దియా కార్యాలయం ముట్టడి, రాజీవ్ రహదారి దిగ్బంధం -4 గంటల పాటు కొనసాగిన ఆందోళన**

**-కలెక్టర్ హామీతో శాంతించిన భక్తులు, హిందూ సంఘాలు**

**సూర్య-గోదావరిఖని:** రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని ఎన్టీపీసీ, గోదావరిఖని ప్రాంతాల్లో రహదారుల మధ్యలో, రహదారి పక్కన ఉన్న దారి మైసమ్మ, దుర్గా మాత, ఎల్లమ్మ గుళ్ళు ను ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రహదారి భద్రత లో భాగంగా కూల్చివేయడంతో శుక్రవారం భక్తులు, హిందూ సంఘాల నాయకులు కన్నెర్ర చేశారు. బుధవారం అర్ధరాత్రి దాటాక బల్దియా అధికారులు దారి మైసమ్మ గుళ్ళు కూల్చివేయ డంతో శుక్రవారం ఉదయం ప్రధాన చౌరస్తాలోని పోచమ్మ మైదానం వద్ద హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమావేశం జరిగింది. గుళ్ళు కూల్చివేయడానికి ఆదేశించిన అధికారులపై చర్యల్ను తీసుకోవాలంటూ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని భక్తులు, హిందూ సంఘాలు, బిజెపి, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముట్టడించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పాటు కోర్టు ఆర్డినెన్స్ ప్రకారమే కూల్చారంటూ





ఒక సంస్థ పేరుతో సోషల్ మీడియాలో పోస్టు చేసిన ఆ సంస్థ ప్రతినిధి రోడ్డు మీదకు వచ్చి ఆ ఉత్తర్వులు చూపించాలనీ, లేదంటే బడితపూజ తప్పదంటూ హెచ్చరించింది. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్లే ద్వారాలను పోలీసులు మూసివేయడంతో ఆగ్రహంతో ఉన్న భక్తులు, హిందూ సంఘాలు, పలు పక్షాల నాయకులు కార్యాలయం బయట బైఠాయించి పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా పలు పక్షాల నాయకులు మాట్లాడుతూ 2009లో సుప్రీంకోర్టు ఆర్డినెన్స్ నెంబర్.262 ప్రకారం ట్రాఫిక్ కు అంతరాయం కలిగే ప్రదేశాల్లో ఉన్న మందిరాలను ప్రజలతో చర్చించాకే నిర్ణయం తీసుకోవాలని చెబుతుందనీ, కానీ రామగుండంలో మాత్రం హిందువుల మనోభావాలను దెబ్బ తీసే విధంగా అధికారులు గుళ్ళు కూల్చివేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు..కార్తీక పౌర్ణమి రోజున అర్ధరాత్రి దాటాక ప్రజలు నిద్రిస్తున్న సమయంలో గుళ్ళు కూల్చివేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ వచ్చి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ను సస్పెండ్ చేయాలని పట్టుబట్టారు. దీంతో పోలీసు లు కలెక్టర్ కు ఫోన్ చేయగా మీటింగ్ లో ఉన్నాడని చెప్పడంతో అనంతరం రాజీవ్ రహదా రి వద్దకు ర్యాలీగా చేరుకొని అక్కడ గంట పాటు మండుటెండలో రహదారిని దిగ్బంధి ంచారు. దీంతో పెద్ద ఎత్తున రాకపోకలు నిలిచిపోయాయి. మధ్యాహ్నం రెండు గంటల సమయంలో కలెక్టర్ ఫోన్ లో అందుబాటులోకి వచ్చి ఫిర్యాదు చేస్తే సంబంధిత అధికారిపై విచారణ జరిపి తప్పకు ండా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడంతో హిందూ సంఘాల ఐక్యవేదిక నాయకులు ఆందోళన విరమించారు. ఇంకా ఈ కార్యక్ర మంలో బీఆర్ఎస్ నాయకులు కౌశిక హరి, బిజెపి రామగుండం నియోజకవర్గం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, ఐక్య వేదిక నాయకులు కొండపర్తి సంజీవ్, కోమళ్ల మహేశ్, మచ్చ విశ్వాస్, మేకల గోపాలకృష్ణ యాదవ్, పిడగు కృష్ణ, సుల్వ లక్ష్మీ నరసయ్య, అయోధ్య రవీందర్, సంపత్, కట్టా సురేష్ భవాని, వెంచర్ల మహేష్ తో పాటు వందల సంఖ్యలో భక్తులు, బీఆర్ఎస్, బీజేపీ, వి.హెచ్.పి, బజరంగ్ దళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అడ్రియాల టిబిజికెఎస్ నూతన కమిటీ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల టిబిజికెఎస్ నూతన కమిటీని ఆ యూనియన్ ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య శుక్రవారం ప్రకటించారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి సూచనల మేరకు ఈ కమిటీ ని వేసినట్లు వారు తెలిపారు. పిట్ సెక్రెటరీగా వివి గౌడ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలుగా పూసాల శేఖర్, గొర్రె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్, షిఫ్ట్ ఇన్చార్జిలుగా జి.సతీష్, మేకల చిన్నయ్య, స్వరాజ్యం, సత్యనారాయణ, సుమంత్, బ్రాంచ్ సెక్రటరీలుగా తిప్పారపు తేజ కుమార్, మాదాసు చంద్రయ్య, సందీప్ రెడ్డి, సెంట్రల్ కమిటీ మెంబర్స్ గట్టు శ్రీనివాస్, యశ్వంత్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు గడ్డం మహేష్, తోట రవి, పెరిక రమేష్, ఎం.సాగర్, శ్రీరారపు కుమార్, జాయింట్ సెక్రటరీలు సిహెచ్.సతీష్, ఉత్తేజ్, రాజేష్, ఫిట్ కమిటీ మెంబర్లు టి. వెంకటేష్, రేండ్ల సందీప్, కే.వెంకటేష్, పి.సది, సోషల్ మీడియా మెంబర్స్ యు.రమేష్, వినయ్ సింగ్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శ్రావణ్ కుమార్, సంతోష్, వినయ్ రెడ్డి, అబ్బయ్య, సాయి తరుణ్ లను నియమించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యుల ందరినీ గని మేనేజర్ హస్తి పెంచలయ్య, వెల్ఫేర్ ఆఫీసర్ మధు కి పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు కేశవరావు, బోయిన్పల్లి శ్రీకాంత్ రావు, డివిజన్ కమిటీ నాయకులు దాసరి మల్లేష్, సుద్దాల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్ బాబు తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- ఎస్సి సబ్ ప్లాన్ నిధులతో నిర్మాణ పనులకు పూజ**

**సూర్య,మంథని రూరల్**



మంథని మండలంలోని పుట్టపాక గ్రామంలో ఐటిశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ళ శ్రీను బాబు ఆదేశాల మేరకు రూ.5లక్షలతో సిసి రోడ్డు, డ్రైనేజి నిర్మాణ పనులకు శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ మండలానికి ఎస్సి సబ్ ప్లాన్ నిధులు రూ.2 కోట్లు మంజూరయ్యాయని ఇట్టి నిధులతో గ్రామాల్లో సిసి రోడ్లు,డ్రైనేజి లాంటి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని అన్నారు.ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటకు కట్టుబడి గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టామని ,రాబోయే రోజుల్లో మంత్రి శ్రీధర్ బాబు సహకారం తో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు, గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హాకీ శతాబ్ది ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ రాణి రుద్రమ దేవి స్టేడియం లో భారత హాకీ శతాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రీడాకారులతో సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఏఐటియుసి యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, ఐఎన్టీయూసీ నాయకులు ఎల్లంకి రామారావు లు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు ముకేశ్, కె.వి.ఎన్.రెడ్డి, శేషు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్రియాల అధికారులను సన్మానించిన టిబిజికెఎస్ నాయకులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



అడ్రియాల గనిలో మేనేజర్ గా హస్తి పెంచలయ్య, సేఫ్టీ ఆఫీసర్ గా కటకం కమలాకర్ లు పదోన్నతి పొందగా వారిని శుక్రవారం తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్)ఆర్జీ-3 ఏరియా ఉపాధ్యక్షులు నాగేల్లి సాంబయ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్మికుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ పింగిలి సంపత్ రెడ్డి , ఏఎల్ పి ఫిట్ సెక్రటరీ వివి గౌడ్, అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు పూసాల శేఖర్, గొర్రె క్రాంతి యాదవ్, కొప్పుల సురేష్, సెంట్రల్ కమిటీ మెంబర్లు శ్రీకాంత్ రావు, కేశవరావు, గట్టు శ్రీనివాస్, యశ్వంత్, డివిజన్ కమిటీ నాయకులు దాసరి మల్లేష్, సుద్దాల తిరుపతి, తిప్పారపు తేజ కుమార్, మాదాసు చంద్రయ్య, సందీప్ రెడ్డి, గడ్డం మహేష్, తోట రవి తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హెల్మెట్ తో రావాలి....
## లేకపోతే వాహనం గేట్ బయటే...

**సూర్య, సెంటినరీ కాలనీ**




దేశంలోనే అతిపెద్ద గని అడ్రియాల లాంగ్ వాల్ గనిలో ఉద్యోగులె వ్వరైనా విధులకు వచ్చే సమయంలో హెల్మెట్ ధరించి రావాలనే నిబంధన విధించారు. జిఎం కొలిపాక నాగేశ్వరరావు, ఏజెంట్ కోడేం జనార్ధన్, మేనేజర్ హస్తి పెంచలయ్య ఆదేశాలతో గేట్ వద్ద ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డ్ ద్విచక్ర వాహనాలను నిలిపివేస్తున్నారు. వీరందరూ వాహనాలను అక్కడే పెట్టి కాలినడకన గని వద్దకు వెళ్ళుతున్నారు. శుక్రవారం గని ఆవరణలో గేట్ వద్ద సుమారు 100 మంది ఉద్యోగుల వాహనాలు ఎండలో పెట్టి వెళ్లారు. హెల్మెట్ ధరించి రాకపోవడంతోనే వాహనాలకు "నో ఎంట్రీ" కింద అదోర కమైన



పనిష్మెంట్ గా భావించ వచ్చు. ప్రతి రోజు దూర ప్రాంతం నుంచి వచ్చే ఉద్యోగులకు ద్విచక్ర వాహనాల ద్వారా ఎలాంటి ప్రమాదం జరగవద్దనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నామని అధికారులు తెలిపారు.

## కమాన్ పూర్ ఎంపీఓ గా సౌమ్య

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల పంచాయతీ అధికారిగా సౌమ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీఒ గా పనిచేసిన కాటం భాస్కర్ నర్సంపేటకు మున్సిపల్ కమిషనర్ గా వెళ్లడంతో స్థానం ఖాళీ అయింది . దీంతో పనిచేస్తున్న అల్వాల మారుతిని ఇంచార్జి ఎంపీఓ గా నియమించారు. పూర్తిస్థాయి ఎంపీఓ లేకపోవడంతో గ్రూప్-2లో ఉత్తీర్ణత సాధించిన సౌమ్య ను మొదటి పోస్టింగ్ కమాన్ పూర్ లో ఇవ్వడం జరిగింది. దీంతో ఆమె శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.

## రామగిరి ఎంపీఓ గా మౌనిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండల పంచాయతీ అధికారి ణిగా (ఎంపీఓ) నూతనంగా ఇష్టవేణి మౌనిక నియమితులయ్యారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఇంచార్జి ఎంపీఓ దేవరకొండ ఉమేష్ నుండి పూర్తి బాధ్యతలు స్వీకరించారు. ఈమె ఇటీవల గ్రూప్-2 పరీక్షల్లో ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ బద్రి శైలజ రాణి ని కలిసి విధులలో చేరారు.

# కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలి

## - అదనపు కలెక్టర్ బిఎస్ లత - కొనుగోలు కేంద్రాల తనిఖీ

**సూర్య, మల్యాల**



మండలంలోని రామన్నపేట పోతారం రాజారం గ్రామాల్లో ప్యాడి సెంటర్లలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రోజున అదనపు కలెక్టర్ బి.ఎస్ లత పరిశీలించారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో తూకపు యంత్రాలు తేమయంత్రాలు ప్యాడి క్లీనర్స్ టార్పలెన్లు సరిపోయినన్ని అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలను సమకూర్చాలని సూచించారు వరి ధాన్యం కేంద్రంలో నిర్వాహకుల వివరాలు మద్దతు ధర టోల్ ఫ్రీ నెంబర్ వివరాలు స్పష్టంగా కనిపించేలా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు.రైతులు వారి ధాన్యము కొనుగోలు కేంద్రాలకు తీసుకురాగానే రసీదులు జారీ చేయడంతో పాటు వారి బ్యాంకు వివరాలను సక్రమంగా నమోదు చేసి పంట రుసుము సకాలంలో రైతుల ఖాతాలో జమ అయ్యేలా చూడాలని సూచించారు అన్ని రకాల రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు. రైతులతో అదనపు కలెక్టర్ బిఎస్ లత మాట్లాడుతూ ప్రభుత్వం పంటకు మద్దతు ధర ఏ గ్రేడ్ రకానికి 2389 బి గ్రేడ్ రకానికి 2369 కల్పిస్తుందని రైతులు వరి ధాన్యము ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకే ఇవ్వాలని తెలిపారు. ధాన్యాన్ని శుభ్రపరిచి తగిన తేమ శాతం కలిగిన తర్వాత మాత్రమే తూకానికి ఇవ్వాలన్నారు. వరి కొనుగోలు ప్రక్రియలు రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా టోల్ ఫ్రీ నంబర్ 1800 4258187 ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి రెవెన్యూ సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వరి తేమ సమస్యకు పరిష్కారంగా డ్రైయర్ పరికరాలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలోని వరి రైతులు ఖరీఫ్ సీజన్ లో 34 వేల ఎకరాల విస్తీర్ణం సాగు చేస్తూ వాతావరణ మార్పుల ప్రభావంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆకాశం ఎప్పుడూ కారు మబ్బులతో కమ్మిపోవడం, సూర్యరశ్మి అందకపోవడం వలన ఆరబోసిన ధాన్యంలో తేమ శాతం తగ్గడం లేదు. ఎప్పుడు వర్షం పడుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితుల్లో ధాన్యం నాశనం కాకుండా ఉండేందుకు ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, అధికారులు యాంత్రికరణపై దృష్టి సారించాలని రైతులు కోరుతున్నారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ధాన్యాన్ని త్వరగా ఎండించేందుకు 'డ్రైయర్' పరికరాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వారు అభిప్రాయపడ్డారు. ఒక్క డ్రైయర్ పరికరంతో గంటకు 25 క్వింటాళ్ల వరి ఎండించవచ్చు. అయితే దీని విలువ రూ. 14 లక్షలు ఉండటంతో సామాన్య రైతులకు అందుబాటులో లేదు. ప్రభుత్వం సబ్సిడీతో ఈ పరికరాలు అందిస్తే రైతులకు పెద్ద సహాయం అవుతుందని రైతులు ఆకాంక్షించారు. "రైతు బాగుంటేనే గ్రామం బాగుంటుంది... రైతు కూలీ సుఖంగా ఉంటేనే సమాజం అభివృద్ధి చెందుతుంది..అని రైతులు వ్యాఖ్యానించారు.

## వివేకానంద విద్యానికేతన్‌లో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



స్థానిక భగత్ నగర్ వివేకానంద విద్యానికేతన్ పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా కార్యదర్శి కంకణాల రామ్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమంలో చేరడం వలన దేశభక్తి, దైవభక్తితో పాటు ఉత్తమ విలువలతో కూడిన పౌరులుగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు.అలాగే బేసిక్ కోర్స్ పూర్తి చేసుకున్న స్కౌట్స్ అండ్ గైడ్స్ మాస్టర్స్, కెప్టెన్లకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మిథున్ జే మిస్త్రి ముఖ్యఅతిథిగా పాల్గొని పాఠశాల మైదానంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ జెండా ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ స్టిక్కర్స్ ను ఆవిష్కరించారు.తదుపరి జిల్లా సహాయ కార్యదర్శి, స్కౌట్ మాస్టర్ గోపగోని మల్లేష్ గౌడ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ప్రవేశ సిలబస్‌లో గల అంశాలు జెండాగీత్ ప్రార్థన, స్కౌట్స్ లా ప్రామిస్‌ల గురించి వివరించారు.కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కమిషనర్ ఎండి షరీఫ్ అహ్మద్, సీనియర్ గైడ్స్ కెప్టెన్స్ సి.హెచ్ ఇందిరా, డి రజిత,స్కౌట్ మాస్టర్స్ టి మధుకర్ రావు, ఏ అశోక్, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సాగర్ సర్కార్,ఏ ఓ తుంగాని సంపత్, 30 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ కు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3 జీఎం కార్యాలయంలో వందేమాతర గీతాలాపన

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా శుక్రవారం జాతీయ గీతం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతాలపన నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఆర్జీ-3, ఏపిఎ జి.ఎం కార్యాలయం నందు సామూహిక జాతీయ వందేమాతరం గీతాలపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, ఎస్వోటు జిఎం బండి సత్య నారాయణ, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, ఫైనాన్స్ డిజియం సి.జె.సురేఖ, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, ఐటీ డిప్యూటీ మేనేజర్ ఆర్.రాజేశ్వరి లతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా

**సూర్య, ఇబ్రహీంపట్నం**



ఏలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా ఇసుకను కథలాపూర్ వైపు నుండి తీసుకొచ్చి ఆర్మూర్ వైపు తరలిస్తున్న డ్రైవర్ షేక్ జాబు పాషా, అతని లారీ యజమాని అయిన మహమ్మద్ నయీముద్దీన్ ఇసుకను అక్రమంగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా తరలిస్తున్నానని తెలిపినాడని మెట్పల్లి ఆర్ఐ ఎర్ర కాంతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది అని ఇబ్రహీంపట్నం ఎస్సై తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించిన మాధురి

**సూర్య, మల్లాపూర్**




మండలంలోని కొత్తదామరాజ్ పల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని వాసం మాధురి ఎం ఏ తెలుగు విభాగంలో ప్రతిభ కనబరచి యూనివర్సిటీ గోల్డ్ మెడల్ ను సాధించారు. తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ చేతులమీదుగా శుక్రవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఈ సందర్భంగా వాసం మాధురి మాట్లాడుతూ..గోల్డ్ మెడల్ సాధించడం సంతోషంగా వుందన్నారు. తాను ఈ స్థాయికి చేరేలా అనునిత్యం ప్రోత్సహించిన ఆమె భర్త వినోద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాధురి గోల్డ్ మెడల్ సాధించడం గర్వకారణమని గ్రామస్తులు, మండల ప్రజలు అభినందించారు.

## వందేమాతరం గీతాలాపనలో ఆర్జీ-2 అధికారులు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా శుక్రవారం జాతీయ గీతం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వందేమాతరం గీతాలపన నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఆర్జీ-2 జి.ఎం కార్యాలయం నందు సామూహిక జాతీయ వందేమాతరం గీతాలపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్జీ-2 జిఎం బండి వెంకటయ్య, ఎస్వోటు జిఎం ఏ.రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, అధికార ప్రతినిధి, ఎజిఎం (పర్సనల్) పి. అరవింద్ రావు, డిజిఎం(ఫైనాన్స్) రామ్ చందర్, డిజిఎం(సర్వే) ఉజ్వల్ బందోపాధ్యాయ, డిజిఎం (సివిల్) ధనుంజయ్, ఐఈడీ డిజిఎం చంద్రశేఖర్, ఎన్విరాన్మెంట్ సురేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ షరీఫ్ మహమ్మద్, జీఎం కార్యాలయం ఏఐటియుసి కార్యదర్శి మహేందర్, వెల్ఫేర్ ఆఫీసర్లు అజీజ్, నరేష్, జీఎం కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## సామూహిక వందేమాతర గేయాలపన

**సూర్య, బోయినపల్లి**




దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో జాతీయ కవి, రచయిత బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా బోయినపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణలో వందేమాతరం గేయాన్ని సమూహంగా ఆలపించాడం జరిగింది. వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం బోయినపల్లి ఎస్సై రమాకాంత్, పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు హాజరై గీతలాపన చేశారు.



## కరీంనగర్‌లో బీసీ జేఏసీ నాయకుల నిరసన

**- అక్రమ అరెస్టులు**

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ సందర్శనకు రానున్న గవర్నర్‌ను అడ్డుకుంటామని ప్రకటించిన బీసీ జేఏసీ నాయకులు గురువారం అంబేద్కర్ చౌరస్తాలో నల్ల రిబ్బన్లతో నిరసన తెలిపారు. ఈ విషయం గమనించిన పోలీసులు నాయకులను అక్రమ అరెస్టు చేసి నిర్బంధించారు.బీసీ జేఏసీ నాయకులు కేశపెద్ది శ్రీధర్ రాజు, ఎన్నం ప్రకాష్, ఆది మల్లేశం, పటేల్ నాగుల కనకయ్య, రాచమల్ల రాజు, దొగ్గలి శ్రీధర్, పెంట అజయ్, మాదాడ్ సంజయ్, కాసు రాజు, నర్సింగరోజు శ్రీనివాస్, కుసుంబా ఆదర్శ్, తదితరులను పోలీసులు అరెస్టు చేసి గురువారం రాత్రి పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో ఉంచినట్లు సమాచారం. నిరసన చేస్తున్న సమయంలో పోలీసులు తమపై అనవసర ఒత్తిడి తీసుకొచ్చి భంగం కలిగించారంటూ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాధికారాన్ని సాధించేవరకు మా పోరాటం కొనసాగుతుంది" అని బీసీ జేఏసీ నాయకులు పత్రిక ప్రకటన ద్వారా ప్రకటించారు.

## ఘనంగా వందేమాతరం గీతా లాపన

**సూర్య, జమ్మికుంట**

కేంద్ర రాష్ట్ర ఆదేశాల మేరకు జమ్మికుంట మున్సిపాలిటీలో వందేమాతరం గీతాలాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ పాల్గొని మాట్లాడుతూ వందేమాతరం రచించి ఇప్పటికీ 150 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి అయినందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాల మేరకు ప్రతి కార్యాలయంలో వందేమాతరం గీతాలాపన ఆలపించాలనే ఉద్దేశంతో ఈరోజు పారిశుధ్య కార్మికులు మున్సిపల్ అధికారు లతో ఘనంగా వందేమాతరం గీతా లాపన నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, జే ఏ ఓ రాజశేఖర్ రెడ్డి, ఏఈ వికాస్, సీనియర్ అసిస్టెంట్ వాణి, భాస్కర్, శ్రీనివాస్, సానిటరి ఇన్స్పెక్టర్ సదానందం, వార్డ్ ఆఫీసర్లతో పాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలి

**- బిజెపి జిల్లా నాయకులు అనుమల్ల చంద్రమౌళి**

**సూర్య, కొత్తపల్లి**

గ్రామాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు బిజెపి జిల్లా నాయకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. గత కొంతకాలంగా నిధులు విడుదల కాకపోవడం వల్ల గ్రామాలలో అభివృద్ధి కుంటుపడినది అని తెలిపారు. తక్షణమే గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయాలని కోరారు.

## గ్రామ గ్రామాన వందేమాతరం

**సూర్య, పెగడపల్లి**



వందేమాతర గేయం రచించి 150 సంవత్సరాలు గడిచిన సందర్భంగా మండల కేంద్రంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, స్థానిక సంస్థలు, గ్రామాల్లో శుక్రవారం ప్రజలు, విద్యార్థులు, అధికారులు సామూహికంగా వందేమాతర గేయాలపన చేసి ప్రజల్లో దేశభక్తి చాటుకున్నారు. ప్రభుత్వం సామూహిక గేయాలపన కార్యక్రమం నిర్వహించడం హర్షణయ్యమని గర్వించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆనంద్ కుమార్ ఎంపీడీవో ప్రేమ్ సాగర్ రావు ఎంఈఓ సులోచన పలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక హమాలి కార్మికులకే ఉపాధి కల్పించాలి

## - సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

**సూర్య, వీణవంక**



స్థానిక హమాలి కార్మికులకే ఉపాధి కల్పించాలని, బీహార్ కార్మికులను పెడితే ఊరుకోమని సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ హెచ్చరించారు. శుక్రవారం వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీడు ఆర్గనైజర్లు తమ వ్యక్తిగత లాభార్జన కోసం ప్రస్తు తం ఇస్తున్న రేటు ప్రకారం ఇవ్వకుండా, పాత రేటు తగ్గించి ఇస్తాం, లేదంటే బీహార్ హమాలీ లను తీసుకొచ్చుకుంటామని, పోటీ కార్మికులను తీసుకొచ్చి స్థానిక కార్మికుల పొట్ట గొడుతున్నా రని, ఏదైనా సమస్య ఉంటే యూనియన్ ప్రతి నిధులతో చర్చించి పరిష్కారం చేసుకోవాలని తెలిపారు. గత 25 సంవత్సరాలుగా గ్రామంలో పని చేస్తున్న కార్మికులకు అన్యాయం చేయకూడ దని, అలాగే గత ఏడు సంవత్సరాల నుండి ఒకే విధమైన రేటుకు పని చేస్తున్న కార్మికులను, బ్యాచ్‌ల మధ్య విభేదాలు సృష్టించి దీనిని రైతు లకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తున్న సీడ్ ఆర్గ నైజర్ల పై యూనియన్ స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగిందని, గతంలో చేసిన పని విధానాన్నే, గతంలో ఇచ్చిన రేటు ప్రకారమే, కార్మికులు పని చేస్తారని, కార్మికులకు సంబంధం లేని పనిని వేరే ఇతర కార్మికులు చేస్తే అడ్డుకుం టారని, ఈ జనరల్ బాడీ సమావేశంలో చర్చించి నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల హమాలి కార్యదర్శి తడి గొప్పుల రాజయ్య, పెద్ద మనుషులు పోతనమైన రవి, బోయిన విద్యాసాగర్, సాయిలు, కార్మికులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల బీభత్సం...

### - చేతికొచ్చిన పంట నేలపాలు... అన్నదాతల కన్నీరు...!

**సూర్య, వీణవంక**



అకాల వర్షాలు అన్నదాతలను మరో సారి కోలుకోలేని దెబ్బ తీశాయి. కష్ట పడి పండించిన పంట కళ్లముందే నీటిపాలు కావడంతో రైతులు గుండెల విసేలా రోడ్డుపైనే విలపించారు. వీణ వంక మండల కేంద్రానికి చెందిన రైతు గెల్లు చంద్రకళ ఏడు ఎకరాల్లోని వరి పంటను పూర్తిగా కోల్పోయారు. సుమారు 3 లక్షల రూపాయలు ఖర్చు చేశామని, కానీ ఇప్పుడు ఒక్క రూపాయి కూడా రాకపోవడంతో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. కురిసిన భారీ వర్షానికి వరి ధాన్యం పూర్తిగా తడిసిపోయి, మొలకలు వచ్చే ప్రమా దంలో పడింది. దిక్కుతోచని స్థితిలో చేసేదేమీ లేక రైతులు తమ పంటను వదిలివేసి కన్నీరుమున్నీరుగా విలపించారు. నష్టపోయిన తమకు తక్షణమే న్యాయం చేయాలని, సంబంధిత అధికారులు వెంటనే పంట నష్టం సర్వే నిర్వహించాలని చంద్రకళ డిమాండ్ చేశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సూర్య, హుజురాబాద్**

ఈ నెల 8వ తేదీ శనివారం విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా హుజురాబాద్ పట్టణంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని హుజురాబాద్ ట్రాన్స్ కో టౌన్ ఏఈ ఏం. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సబ్ స్టేషన్ మరమ్మ త్తుల దృష్ట్యా హుజురాబాద్ పట్టణం మొత్తం ఉదయం 9 గంటల నుండి 10.30 నిమిషాల వరకు విద్యుత్ సరఫరా ఆపివేయడం జరుగుతుందని, ప్రజలకు కలుగుతున్న అసౌకర్యానికి గమనించి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థుల వందే మాతరం 150 ఏళ్ల వేడుకలు

**సూర్య, కరీంనగర్**



వందే మాతరం 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని అద్విత ఇంటర్నే షనల్ స్కూల్, భగత్‌నగర్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. న్యూఢిల్లీ లో ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించిన కార్యక్రమంలో భాగంగా ఉద యం 9:50 గంటలకు దేశవ్యాప్తంగా ఏకకాలంలో గానం చేసిన "వందే మాతరం"లో పాఠశాల విద్యార్థులు సమూహంగా పాల్గొన్నారు. గీత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించగా, చైర్మన్ కొమరయ్య సౌగాని, డైరె క్టర్ అనుదీప్ సౌగాని విద్యార్థుల్లో దేశభక్తి, గర్వభావం పెంపొందించే కార్య క్రమాల ప్రాముఖ్యతను ప్రస్తావించారు. ప్రిన్సిపాల్ మాధురి శ్వేత విద్యార్థు లను ఏకత్వం, సమైక్యత, సేవాస్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపుని చ్చారు. పాఠశాల ప్రాంగణంలో ప్రతిధ్వనించిన "వందే మాతరం" నినా దాలు దేశభక్తి వాతావరణాన్ని మరింత ఉద్దీపించాయి.

## బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటం ఆగదు

### - బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్

**సూర్య, కొత్తపల్లి**

బీసీ రిజర్వేషన్లు సాధించేంతవరకు పోరాటం ఆగదు అని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి గడప కోటేష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బీసీ లకు స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశాలు రావాలని అవకాశాలు రావాలంటే రిజర్వేషన్లు తోనే సాధ్యం అని అన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఇతర అంశాల్లో ప్రతిభ చూపాలి

### - ఎంఈఓ శ్రీనివాస్

**సూర్య, హుజురాబాద్**



విద్యార్థులు తాము చదువు కునే సమయంలో చదువు తో పాటు ఇతర అంశాల్లో కూడా ఆసక్తి కనపరచాల ని, వాటిల్లో ప్రతిభ చూపా లని హుజురాబాద్ మండల విద్యాధికారి బి. శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం టీ-సాట్, టీఎస్ జిహెచ్ఎంఏల సంయుక్త ఆధ్వర్యంలో హుజురాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు పాఠశాలలో వివిధ విషయాల్లో విద్యా ర్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. వ్యాస రచన పోటీలో ఎండి. అజ్మానాజ్ ప్రథమ బహుమతి, ఏం. శ్రీవల్లి ద్వితీయ బహుమతి, ఉపన్యాస పోటీలో కే. గణేష్ ప్రథమ బహుమతి, వర్షిత ద్వితీ య బహుమతి, క్విజ్‌లో బి. రాజ్ కుమార్ ప్రథమ బహుమతి, ఎం. అభి మన్యు ద్వితీయ బహుమతి లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జి. సమ్మిరెడ్డి, విడపు శ్రీనివాస్, కైరున్నిసా బేగం, ఉపాధ్యా యులు, సీఆర్పీలు రాజి రెడ్డి, రవిబాబు, అమరేందర్ పాల్గొన్నారు.

## ఎల్లప్పుడు మీ ముందుకు న్యాయ సేవలు

**సూర్య, కరీంనగర్**



జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె వెంకటేష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి (హ) లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు రాజ్యాంగము కల్పించిన హక్కులు, వారి భద్రత కోసం కల్పిం చిన చట్టాల గురించి వివరించారు. జాతీయ న్యాయ సేవల టోల్ ఫ్రీ నెంబ ర్ 15100, మాదక ద్రవ్యాల నిరోధక, సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్స్ తప్పకుండా గుర్తుంచుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా బాలికలు అన్ని పరిస్థితులలో ధైర్యంగా ఉండాలని ఏదైనా సమస్య తలెత్తితే తల్లిదం డ్రులకు గాని ఉపాధ్యాయులకు గాని లేదా న్యాయ సేవా అధికార సంస్థ యొక్క టోల్ ఫ్రీ నెంబర్‌కి గాని తెలియజేయాలని సూచించారు. విద్యార్థు లు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అని, చెడు కోసము మొబైల్ వాడడం వలన ఎదుర్కోవలసిన దుష్పరిణామాలను వివరించారు. ఈ కార్య క్రమంలో న్యాయమూర్తితో పాటు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్నం రమేష్ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వీణవంకలో వందేమాతరం గేయాలాపన

**సూర్య, వీణవంక**

స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని రగిలించిన వందేమా తరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, కరీం నగర్ సిపి ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం వీణవంకలో సామూహి కంగా వందేమాతరం గేయాలాపన నిర్వహించారు. ఈ గేయాలాపనలో ఎస్ఐ తిరుపతి, హెచ్ఎం పులి అశోక్ రెడ్డి, బిజెపి నాయకులు నరేష్ గౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాధ్యతల స్వీకరణ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ లోని శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)లో ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య కేంద్రం ప్రాంతీయ సమన్వయ అధికారిగా డా.ఎం.సత్య ప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఈ బాధ్యతలు నిర్వహించిన డా. వంగల శ్రీనివాస్ విరమణతో ఈ నియామకం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ, టీజీసీ-జీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.కడారు సురేందర్ రెడ్డి తదితరులు సత్య ప్రకాష్‌ను అభినందించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు, ఉన్నతమైన విద్య అం దించడంలో కృషి చేయాలని ఆయనను అభిలషించారు. కళాశాల వైస్ ప్రిన్సి పల్, విభాగాధిపతులు, అధ్యాపకులు, బోధన-బోధనేతర సిబ్బంది ఈ కార్య క్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

## వివేకానంద డిగ్రీ పీజీ కళాశాల విద్యార్థులకు 11 గోల్డ్ మెడల్స్

**సూర్య, కరీంనగర్ టౌన్**



స్థానిక వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలలో ఎంబీఏ చదువుకున్న ఎనిమిది మంది విద్యార్థులకు 11 గోల్డ్ మెడల్స్ సాధించారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీనివాస్ తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ రెండవ స్నాతకో త్సవం సందర్భంగా వారికి గోల్డ్ మెడల్స్‌ని ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో పనిచేసే అధ్యా పకుల శ్రమ, పట్టుదల, విద్యార్థులు అంకితభావంతో చదవడం వలనే ఈ ఘనత సాధించగలిగామని తెలిపారు. ఈ సందర్భంగా వారిని కళాశాల కరస్పాండెంట్ వి ఆగం రావు, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఏసిటిబి సంపత్ కుమార్ ఏవోబి శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి ధనపురి సాగర్ విభాగాధిపతులు డాక్టర్ ఆర్ గోపికృష్ణ, డాక్టర్ ఎండి సలీం,అధ్యా పకులు గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

## రాష్ట్రస్థాయి ఎస్. జి.ఎఫ్ ఈత పోటీలకు పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు

**సూర్య, కరీంనగర్**



ఇటీవల ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోని గోదావరిఖనిలో జరిగిన జిల్లా స్థాయి ఎస్.జి.ఎఫ్ ఈత పోటీల్లో పారమిత వరల్డ్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. అండర్-17 జూనియర్ ఎంపిక పోటీలలో స్థానిక పారమిత వరల్డ్ స్కూల్‌లోని 9వ తర గతి విద్యార్థులు అభ్యుదయ రాజ్ శ్రీ విహాస్,అనయ రావు, చైతన్య, అండర్ 14 విభాగంలో లాస్య-8వ తరగతి,సామిత్-6వ తరగతి పాల్గొని అత్యధిక ప్రతిభ కనబర్చి ఈ నెలలో సెంటినరీ కాలనీలో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్ తెలిపారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఇ. ప్రసాదరావు ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల డైరెక్టర్స్,ప్రసూన, వి.యు.ఎం.ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.శ్రీకర్, కోచ్ తోట శ్రీధర్,వ్యాయామ ఉపాధ్యాయుడు, జెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 150 వ వందేమాతర గేయం వార్షికోత్సవ వేడుకలు

**సూర్య, కరీంనగర్**



నవంబర్ 7వ తేదీ న వందే మాతరం 150 సంవత్సర ములు పురస్క రించుకొన్నా సందర్భముగా నగరంలోని కోరా జాన్సన్,ఏ.ఎస్.సి పాఠశాలల్లో ముందుగ పాఠశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్ర సాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంతోష్‌రెడ్డి భరతమత పటానికి పూలమాల వేసి విద్యార్థులు ఉపాధ్యాయులు,యజమాన్యం వందే మాతరం గీతాన్ని ఆలపించారు. తదుపరి విద్యార్థినీ విద్యార్థులు ఉపన్యా సాలనీ,వందేమాతరం గొప్ప తనాన్ని తెలిపే నృత్యాలని ప్రదర్శించారు. తదు పరి మారుమ్రోగే భరతమత నినాదాలతో పాఠశాల ప్రాంగణాన్నీ మారు మ్రోగించారు. వందేమాతరం యొక్క సారాంశాన్ని స్వతంత్ర సమర యోధుల గురించి దేశభక్తిని తెలిపే వందేమాతరం గొప్పతనాన్ని కొనియాడారు.

### రాజాపూర్ గ్రామంపై

# పంచాయతీ, రెవెన్యూ, పోలీస్, సింగరేణి అధికారుల ముప్పేట దాడి

**- అనుమతి లేని అక్రమ కట్టడాలు నిర్మించవద్దని బెదిరింపులు, బుజ్జగింపులు**
**- 2009 నుంచే అనుమతులే లేవు కదా!**



**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం రాజాపూర్ గ్రామ పంచాయతీలో అక్రమ కట్టడాలు, ప్రభుత్వ అనుమతి లేని పలు కట్టడాలు, గృహాలు నిర్మిస్తున్నారని శుక్రవారం భారీ ఎత్తున పోలీసులు, రెవెన్యూ, పంచాయతీ, సింగరేణి అధికారులు, సింగరేణి సెక్యూరిటీ సిబ్బంది మోహరించారు. వివరాలలోకి వెళితే...
రాజాపూర్ గ్రామ పంచాయతీ బుధవారం పేట, ఆదివారం పేట రెవెన్యూ విలేజ్ లను కలుపుకొని ఉంటుంది. ఆర్జీ- 3 డివిజన్ ఓసీపీ-2 ప్రాజెక్టు విస్తరణ కొరకు రాజాపూర్ గ్రామం తో పాటు 444 ఎకరాల వ్యవసాయ భూమిని సింగరేణి సంస్థ తీసుకోవడానికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు రిక్వెషన్ లేఖ అందించారు. దీనికి సంబంధించిన జనవరి, ఫిబ్రవరి శాటిలైట్ ద్వారా గ్రామ ఇమేజ్ మ్యాప్ తీసుకున్నారు. ఈ క్రమంలో గ్రామంలో సుమారు 460 గృహాల వరకు ఉండగా, గ్రామాన్ని తొలగిస్తున్నారని సమాచారం మేరకు అదనంగా అనుమతి లేని అక్రమ గృహాలు సుమారు 45 పైగా నిర్మాణం జరిగాయి అనే సమాచారం మేరకు వివిధ శాఖల అధికారులు భారీ మొత్తంలో వీటిని కూలగొట్టడానికి వచ్చారు. ఏకంగా 5 జేసీబి వాహనాలను తీసుకొని వచ్చారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలతో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, మంథని, టూ టౌన్ సిఐలు బి.రాజు, నక్క ప్రసాద్ రావులు, మంథని డిఎల్. పి.ఓ మారుపట్ల కొమురయ్య, రామగిరి ఎమ్మార్వో పర్నంది సుమన్, ఎస్సైలు టి. శ్రీనివాస్, రమేష్, రవికుమార్, కొట్టే ప్రసాద్, ఎంపీఓ దేవరకొండ ఉమేష్, ఆర్జీ-3 ఎస్ఓటూ జీఎం మోల్మురి రామ్మోహన్, ఎస్టేట్ ఆఫీసర్ కనవేన ఐలయ్య, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి. షబిరుద్దీన్, డిప్యూటీ తహసీల్దార్ సూదాటి కోటేశ్వరరావు, పోచన్న, పంచాయతీ సెక్రటరీ దాసరపు కిరణ్‌లు గ్రామంలో పర్యటించారు. దీంతో జెసిబిలతో అనుమతి లేని గృహాలను కూలగొడతామని బెదిరించారు. దీంతో గ్రామస్తులు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. 2009వ సంవత్సరం నుండి గృహాలకు అనుమతి ఇవ్వడం లేదని, ఇంటి నెంబర్లు ఇవ్వడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. మా కుటుంబాలు పెరుగుతున్నాయి, పిల్లలకు పెళ్లిళ్లు అవుతున్నాయి. నూతన గృహాలు నిర్మించుకోవడం తప్పా! అని ఎదురు తిరిగారు. గత కొన్ని సంవత్సరాలుగా సింగరేణి సంస్థ తమ గ్రామ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుందని గ్రామస్తులు ఆరోపించారు. అసలు గ్రామాన్ని తీసుకుంటే ముందుగా గ్రామ సభ ఏర్పాటు చేయడం, నోటిఫికేషన్ ఇవ్వడం లాంటి చర్యలు లేకుండానే గ్రామం పై ఎకాకినా దాడి చేసి బెదిరింపులకు గురి చేయడం ఏమిటని గ్రామస్తులు ఆరోపించారు. సింగరేణి ప్రాంతంలో 5 కిలోమీటర్ల దూరం వరకు ఉన్నా గ్రామంలో ఎలాంటి కట్టడాలు నిర్మించవద్దని సర్క్యూలర్ ఉందని అధికారులు తేల్చి చెప్పారు. దీంతో సుమారు 5 గంటలు హైడ్రామా నడిచింది. దీంతో చేసేదేమీ లేక అధికారుల బృందం వెను తిరిగి వెళ్ళిపోయారు.





# యువతే దేశ భవిష్యత్తు

**- చట్టాన్ని గౌరవించే పౌరులుగా ఎదగాలి - ర్యాగింగ్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి**
**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య,కొడిమ్యాల**

కొండగట్టు జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా ఎస్పీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. "విద్య అనేది కేవలం ఉద్యోగం పొందడానికి మాత్రమే కాదు, మంచి వ్యక్తిత్వాన్ని నిర్మించడానికి ఉపయోగపడే ఆధ్యాత్మిక శక్తి అని ప్రతి విద్యార్థి జీవితంలో క్రమశిక్షణ, కష్టపడి చదువుకోవడం, ముఖ్యమని" అన్నారు. విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మానవీయ విలువలను అలవరచుకోవాలి," అని అన్నారు. యువతే దేశ భవిష్యత్తు కాబట్టి, వారు చట్టాన్ని గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో సమయాన్ని వృథా చేయకుండా, దానిని నేర్చుకోవడానికీ, కొత్త ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికీ వినియోగించుకోవాలని సూచించారు. సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, తెలియని లింకులు, ఫేక్ ఐడీలకు స్పందించకూడదని సూచించారు. కళాశాల యాజమాన్యం ఎప్పటికప్పుడు విద్యార్థుల నడవడిక, ప్రవర్తన పట్ల శ్రద్ధ వహించాలని ఎస్పీ గారు సూచించారు. సీనియర్లు-జూనియర్లు అనే తేడా లేకుండా స్నేహపూర్వక వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించాలని, ర్యాగింగ్ వంటి చర్యలకు దూరంగా ఉండాలని, సమాజంలో ఆదర్శవంతులుగా నిలవాలని అన్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వాడకం భవిష్యత్తును నాశనం చేస్తుందని ఈలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి లాంటి మత్తుపదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ వారికి అందివ్వాలని తెలిపారు. విద్యార్థులు చేడు వ్యసనాలకు దూరంగా ఉంటూ తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టుకుని,కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.



### కరీంనగర్ పోలీసు కమీషనరేట్‌లో

# 'వందేమాతరం' 150వ వార్షికోత్సవం

**సూర్య కరీంనగర్**

భారత జాతీయ గేయం అయిన "వందేమాతరం" గీతాన్ని మహాకవి బంకించంద్ర ఛటర్జీ రచించి నేటితో (నవంబర్ 7, 2025 నాటికి) 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలో ఈ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కమీషనరేట్ కాన్ఫరెన్స్ హాలునందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని, వందేమాతర గేయాన్ని ఇతర అధికారులు, సిబ్బందితో కలిసి సామూహికంగా ఆలపించారు. ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ, వందేమాతర గీతం స్వాతంత్ర్య సంగ్రామంలో కోట్లాది మంది భారతీయులకు స్ఫూర్తిని చ్చిందని, ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించే గొప్ప శక్తి ఈ గీతంలో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీంరావు, ఆర్ ఐ కిరణ్ కుమార్‌లతో పాటు కమీషనరేట్ పరిధిలోని పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గేయాన్ని ఆలపించారు.



## రోడ్డు మరమ్మతు చేపట్టిన ఆర్ అండ్ బి అధికారులు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర గోపాలరావుపేట ప్రధాన రహదారిలో కిష్టాపూర్ స్టేజ్ వద్ద వర్షాకాలంలో భారీ వర్షాలకు ప్రధాన రహదారి ఒక పక్కనకోతకు గురైంది. మరో పక్క రైతుల పొలాల నుండి వచ్చే నీరంతా ప్రధాన రహదారి పైననే ఉండడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఈ విషయంపై సూర్య దినపత్రికలో కోతకు గురైన రోడ్డును బాగుపరిచే దేప్పుడో అన్న శీర్షిక కథనాన్ని ప్రచురించింది. కాగా గురువారం ఆర్ అండ్ బి ఏఈ సుధాకర్ కోతపు గురైన రహదారి పక్కన మట్టిని నింపి చదును చేశారు. మరోపక్క నిలువ నీరు ఉన్న ప్రాంతంలో రోడ్డు పక్కన డ్రైనేజీ లాగా జెసిబి సహాయంతోకాల్వ తవ్వించారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించినందుకు సూర్య దినపత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్‌లో "వందేమాతరం" గేయాలాపన

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



స్వాతంత్ర ఉద్యమంలో ప్రజల్లో స్ఫూర్తి నింపిన వందేమాతరం గేయానికి 150 యేండ్లు పూర్తయింది. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల్లో శుక్రవారం ఉదయం సామూహికంగా వందేమాతరం గేయాలాపన చేయాలన్న ప్రభుత్వ ఉత్తర్వు మేరకు కరీంనగర్ కలెక్టరేట్లో వందేమాతరం గేయాన్ని ఉద్యోగులు ఆలపించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి కిరణ్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డిఆర్వో వెంకటేశ్వర్లు, ఆర్డీవో మహేశ్వర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వందేమాతరం గేయాలపన

**- హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



దేశ స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గేయం 150 ఏండ్లు అయిన సందర్భంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వందేమాతరం గేయాలపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, విద్యార్థులు హాజరై, గీతాలాపన చేశారు. కార్యక్రమంలో ఏవో రాంరెడ్డి, సీపీఓ శ్రీనివాసాచారి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## "వందేమాతరం" దేశభక్తి స్ఫూర్తికి నిదర్శనం

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**
**- జిల్లా పోలీస్ కార్యాలయంలో "వందేమాతరం" గేయాలాపన**

**సూర్య జగిత్యాల**



అఖండ భారతావనికి స్వాతంత్ర్య కాంక్షను కలిగించిన జాతీయ గేయం వందేమాతరానికి నేటితో 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వందేమాతరం సామూహిక గేయా ఆలాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని వందేమాతర గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ "వందేమాతరం" మన జాతీయ స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిన శక్తివంతమైన గేయమని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధులు ఈ గేయం ద్వారా ప్రజల్లో జాతీయ స్ఫూర్తిని కలిగించారని, ప్రతి భారతీయుడు ఈ గీతం యొక్క చరిత్రను తెలుసుకొని గౌరవంతో గానం చేయాలి అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే తెర వెనుక రాజకీయం చేస్తున్నాడు

**- కిబాల అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించాలి**

**- మున్సిపల్ భూమి రక్షణకై జేఏసీ ఏర్పాటు చేయాలి. - నా రాజీనామాకు కారణం కూడా అదే**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి 06**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ ఆఫీసులో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. పట్టణంలో సంచలనంగా 100 కోట్ల భూకబ్జా ఆరోపణలపై శ్రావణి స్పందించారు. తాను మున్సిపల్ చైర్పర్సన్ గా ఉన్నప్పుడే పెట్రోల్ పంపు భూకబ్జా విషయంలో మాట్లాడితే తనను టార్గెట్ చేశారన్నారు. ఒక దశలో చైర్పర్సన్ గా తన రాజీనామాకు ఈ పెట్రోల్ పంపు వ్యవహారమే కారణమని అన్నారు. గతంలోనే రెండు మూడు సందర్భాల్లో తన రాజీనామా కు ముందు ఆ తర్వాత కూడా తాను మున్సిపల్ భూమి కబ్జాతో పాటు పెట్రోల్ పంప్ వ్యవహారం పై మీడియా సమావేశంలో ఏర్పాటు చేసి ప్రస్తావించినట్లు గుర్తు చేశారు. యావర్ రోడ్డు విస్తరణకై తొలి ప్రయత్నం గా మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడుతున్న సందర్భంలో ఐదు ఫీట్లు ఆర్ అండ్ బి ఆఫీస్ సైడ్ అలైన్మెంట్ చేయించినట్లు తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం డివైడర్ కడితే పెట్రోల్ పంపు విషయం బయటకు వస్తుందని ఒత్తిడి తీసుకు వచ్చారు. ఒక దశలో మొదలుపెట్టిన డివైడర్ నిర్మాణాన్ని సైతం మార్చి కట్టేలా చేసారు. కబ్జాలకు పాల్పడిన వారిని కాపాడేందుకు అప్పుడున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నన్ను నడిరోడ్డు పైన నిలబెట్టి ఇది మా వ్యక్తిగత విషయం నువ్వు తలదూర్చకని ఒత్తిడి తీసుకొచ్చారు. పెట్రోల్ పంపుకు అన్ని అనుమతులు ఉన్నట్లయితే ఆరోజు నా మీద ఒత్తిడి తీసుకురావడానికి కారణం ఏంటని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ఉద్దేశిస్తూ మాట్లాడారు. నిజాలు తెలిసి కూడా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తెర వెనుక రాజకీయాలు చేస్తున్నారు. 1948 సెప్టెంబర్ 17 న నిజాం పాలనా ముగిసి 1949 ఇండియన్ స్టాంప్ యాక్ట్ అమల్లోకి వస్తే 1952లో అసలు అమలులో లేని కిబాల ద్వారా స్థలం కొన్నట్టు ఏ విధంగా తెరపైకి వచ్చిందో అర్థం కావడం లేదు అన్నారు. ఈ విషయంలో ఇప్పటికే అధికారులపై పొలిటికల్ ప్రెజర్ ఉందని సందేహాత్మకంగా ఉన్న కిబాల పత్రాన్ని అందరి సమక్షంలో ట్రాన్స్లేట్ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు అప్పీల్ చేశారు. తాను చైర్ పర్సన్ గా ఉన్నప్పుడు ఈ వ్యవహారానికి సంబంధించి ఎలాంటి రికార్డులు మున్సిపల్ లో లభించలేదన్నారు. 40 ఏళ్ల రాజకీయ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ఇప్పటికైనా ఈ వ్యవహారంపై మాట్లాడడం హర్షించదగ్గ విషయమని అయితే మున్సిపల్ ప్రభుత్వ భూముల రక్షణకై పార్టీలకు అతీతంగా కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. అవసరమైతే మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో ఒక జేఏసీ ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. ప్రజల ఆస్తి ప్రజలకు చెందేలా చేయాలని ఇందుకు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ సహకారం ఉంటుందని తెలిపారు. ఇక ఇటీవల అర్బన్ ఇన్ఫ్రా డెవలప్మెంట్ ఫండ్స్ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తే స్థానిక ఎమ్మెల్యే తానే తీసుకువచ్చినట్లుగా చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. అభివృద్ధి చేయండి హర్షిస్తాం కానీ మందికి పుట్టిన పిల్లల్ని తమ పిల్లలని చెప్పుకోవడం ఎంతవరకు కరెక్ట్ అన్నారు. జగిత్యాలను ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చేందుకు ఎంపీ అరవింద్ కృషి చేస్తున్నారని అందులో భాగంగానే జగిత్యాలకు కేంద్రీయ విద్యాలయాన్ని తీసుకు వచ్చినట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నలువాల తిరుపతి, జగిత్యాల పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, బొడ్డు పెద్ద గంగారం, జిల్లా కార్యాలయ కార్యదర్శి జుంబర్తి దివాకర్, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, సాంబారి కళావతి, సిరికొండ రాజన్న, గాదాసు రాజేందర్, మద్దిపల్లి సాగర్, ఇట్యాల రాము, కాశెట్టి తిరుపతి, గడ్డల లక్ష్మి, మామిడాల కవిత, బద్దెల గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు "డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్"

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-2 జీఎం కార్యాలయంలో రెండవ రోజు నిర్వహిస్తున్న "డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ క్యాంపెయిన్" ను జీఎం బండి వెంకటయ్య సందర్శించారు. ఆయన పెన్షనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పణ ద్వారా పెన్షన్ ప్రక్రియ సులభతరం అవుతుందని, అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా జీఎం బి.వెంకటయ్య స్వయంగా క్యాంప్ లో తన డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించారు. రెండో రోజు మొత్తం 46 మంది పెన్షనర్లు తమ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వోటు జీఎం ఏ. రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, అధికార ప్రతినిధి, ఎజీఎం (పర్సనల్) పి.అర్విం‌ద్ రావు, డిజీఎం(ఫైనాన్స్) రామచందర్, వెల్ఫేర్ ఆఫీసర్లు అజీజ్, నరేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వందేమాతరం 150వ వార్షికోత్సవం

**సూర్య, శంకరపట్నం:**

భారత జాతీయ గేయం వందేమాతరం రచనకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం శంకరపట్నం మండల ఎమ్మార్వో కార్యాలయంలో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు సమిష్టిగా వందేమాతరం ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో కే. సురేఖ మాట్లాడుతూ వందేమాతరం దేశభక్తి భావాన్ని పెంపొందించే గేయమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, స్ఫూర్తికి ప్రతీకగా ఈ గేయం తరతరాలకు ఆదర్శమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ పార్థసారథి, ఆర్ఐలు ప్రత్యూష, రాములు తదితరులు పాల్గొని వందేమాతరం గీతాన్ని ఆలపించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు రామగిరి మండలం ఆదివారంపేట గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ముత్తారం మండల పాక్స్ చైర్మన్ అల్లారి యాదగిరి రావు, వైస్ చైర్మన్ ఎలువాక కొమురయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మైదం వరప్రసాద్, గ్రామ రైతులు, హమాలీ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో 24వ తేదీ నుంచి అధికారుల రిలే నిరాహార దీక్షలు

**-డిసెంబర్-01 వ తేదీ నుంచి వర్క్ టు రూల్**

**-సిఅండ్ఎండి కి సిఎంఓఏఐ సంఘం డిమాండ్ నోటీసు**

**సూర్య, సెంటినరీ కాలనీ**




సింగరేణి సంస్థలో ఈ నెల 24వ తేదీ నుంచి అధికారులు రిలే నిరాహార దీక్షలు, డిసెంబర్-01వ తేదీ నుంచి వర్క్ టు రూల్ నిరసన వ్యక్తం చేయడానికి సిఎంఓఏఐ అధికారుల సంఘం నిర్ణయించింది. ఈ మేరకు సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్, డైరెక్టర్ లకు డిమాండ్ నోటీసు అందచేశారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని 08.03.2025, 17.03.2025, 16.06.2025 తేదీల్లో వినతిపత్రాలు అందించడం జరిగిందని తెలిపారు. న్యాయస్థానం ఆదేశాల ప్రకారం 2007-08 నుండి 2013-14 వరకు పెండింగ్‌లో ఉన్న బకాయిలతో పాటు, 2022-23, 2023-24 సంవత్సరాలకు పి.ఆర్.పి ని సకాలంలో చెల్లించాలని, 40,000 మంది ఎన్ సిడబ్ల్యూఏ ఉద్యోగులతో సమానంగా 2300 మంది ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ఉచిత విద్యుత్, ఐఐటి/ఐఐఎం ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి ప్రయోజనాలను మొదటి నుండి అమల్లోకి వచ్చేలా చూడాలని, కార్యనిర్వాహక పదోన్నతులు, బదిలీలను నియంత్రించే పారదర్శక విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ నోటీసు లో పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ నుంచి రిలే నిరాహార దీక్ష, డిసెంబర్-01 వ తేదీ నుంచి వర్క్ టు రూల్ అమలులో ఉంటుందని అధికారుల సంఘం అధ్యక్షుడు తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, ప్రధాన కార్యదర్శి పెద్ది నరసింహులు సిఅండ్ఎండి నూనావత్ బలరాం నాయక్ కు డిమాండ్ నోటీసు అందచేశారు.

## గుడుంబా స్థావరాలుపై ఎక్సైజ్ అధికారుల దాడులు

**- 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం**

**- ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ వెల్లడి**

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలంలోని సముద్రాలింగాపూర్ లక్ష్మీపూర్ లింగన్నపేట ముచ్చర్ల గ్రామాలలో ఎక్సైజ్ అధికారులు గుడుంబా స్థానాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి, ఇద్దరూ అనుమానితులను తహసీల్దార్ మారుతి రెడ్డి ముందు బైండోవర్ చేసి, ఒకరిపై కేసు నమోదు చేశామని, ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ వెల్లడించారు. అలాగే సముద్రాలింగాపూర్ తండాకు చెందిన ముద్దాయి బైండోవర్ కింద 30 వేల జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. అక్రమంగా గుడుంబా తయారుచేసిన అమ్మిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు.

## ఎంపీ నిధులతో వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద బోరు మంజూరు.

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో సుందరగిరి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ నిర్మాణానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ వారి యొక్క ప్రత్యేక ఎంపీ నిధుల నుండి బోరు మంజూరు చేయగ గురువారం రాత్రి బోరు వేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సుందరగిరి విశ్వబ్రాహ్మణ సభ్యులు, గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. అదేవిధంగా సంఘం తరపున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కు, సహకరించిన బిజెపి నాయకులకు రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండల విశ్వ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు శ్రీరామోజు రాజ్ కుమార్, సుందరగిరి విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కందుకూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాములు, బిజెపి గ్రామ శాఖ అధ్యక్షులు తులాయిల వెంకటేష్, మాజీ ఉపసర్పంచ్ జంగా శ్రీనివాస్ రెడ్డి, గంధం సురేందర్, మావురపు శరత్, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు వెంకటాచారి, శ్రీకాంత్, రాజు, విష్ణు వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసీపీ-3 లో డ్రాగ్ లైన్ 1,40,530 ఉత్పాదక పని గంటలు పనిచేసింది

**-11.77 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబీ తీసింది**

**-ఈఈ రాధాకృష్ణ ను సన్మానించిన జీఎం, ఇతర అధికారులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియాలోని ఓపెన్‌కాస్ట్ ప్రాజెక్ట్-3 లోని డ్రాగ్‌లైన్ యంత్రం అత్యుత్తమ ప్రదర్శనతో మైలురాయిని చేరుకుంది. 31 సంవత్సరాలు పనిచేసి డ్రాగ్‌లైన్ యంత్రం మొత్తం 11.77 మిలియన్ క్యూబిక్ మీటర్ల (1177.69 లక్షల ఘన మీటర్లు) ఓవర్‌బర్డెన్ తొలగింపు పనిని పూర్తి చేసి, 1,40,530 ఉత్పాదక పని గంటలు విజయవంతంగా నమోదు చేసింది. మేనేజ్‌మెంట్ ఆమోదంతో ఈ యంత్రాన్ని మైనింగ్ బెంచ్ స్థాయి ఆర్‌ఎల్-720 నుండి ఆర్‌ఎల్-840 వరకు సురక్షితంగా తరలించి ఎటువంటి ఆపరేషనల్ అంతరాయం లేకుండా భూమి ఉపరితలంపై భద్రంగా నిలిపారు. ఈ సవాళ్లతో కూడిన పనిని అత్యంత నైపుణ్యంతో కూడిన సాంకేతిక ప్రణాళిక, నిరంతర పర్యవేక్షణ, కచ్చితమైన అమలుతో విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సాధన ఆర్జీ-2 ఏరియాలోని ఇంజనీరింగ్ నైపుణ్యం, బృందం తో పాటు కృషికి ప్రతీకగా నిలిచింది. ఈ విజయాన్ని గుర్తిస్తూ ఆర్జీ-2 ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య, ఎస్వోటు జీఎం ఏ.రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహర్, అధికార ప్రతినిధి, ఎజీఎం(పర్సనల్) పి. అరవింద్ రావు, డిజీఎం(ఫైనాన్స్) రామ్‌చందర్, డిజీఎం (సర్వే) ఉజ్వల్ బందోపాధ్యాయ, ఓసీపీ-3 ప్రాజెక్ట్ ఇంజనీర్ రాజాజీ, స్టోర్స్ డిజీఎం విజయ్, పర్చేజ్ ఆఫీసర్ వెంకటేష్, ఐటీ అధికారిని అశ్విని, ఇతర అధికారులు కలిసి ఈఈ రాధాకృష్ణ ను శాలువాతో సన్మానించారు

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ:**



కమాన్ పూర్ మండలంలోని జూలపల్లి, నాగారం, రొంపికుంట, గొల్లపల్లి, గుండారం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యం లో శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు, ఏఎంసి చైర్మన్ వైనాల రాజు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటను దళారులకు విక్రయించి నష్టపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, డైరెక్టర్లు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## గోపాలరావు పేటలో విద్యార్థులతో భారీ ర్యాలీ..

**సూర్య, రామడుగు**



రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో శుక్రవారం నేచర్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో వందేమాతరం గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులతో బస్టాండు వద్ద భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జాతీయ జెండా వద్ద వందేమాతరం గీతాన్ని ఆలపించారు. భారత్ మాతాకీ జై అంటూ స్లోగన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేచర్ యూత్ క్లబ్ అధ్యక్షులు కాసారపు పరశురాం గౌడ్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు యువకులు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# కూలీలతో వస్తున్న ఆటో బోల్తా

## - ఒకరి మృతి, మరికొంతమందికి స్వల్ప గాయాలు - డ్రైవర్‌తో పాటు మరో ఐదుగురికి తప్పిన ప్రమాదం

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం వాళ్లంతా దినసరి కూలీలు రోజు కూలి చేస్తే తప్ప కుటుంబాలు గడిచే పరిస్థితి లేకపోవడంతో పక్క గ్రామాలకు పత్తి ఏరేందుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో రోడ్డు ప్రమాదానికి గురై ఒకరు మృతిచెందగా మరికొంతమంది కూలీలకు స్వల్ప గాయాలు అయిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన జేరిపోతుల వెంకట్ అనే ఆటో డ్రైవర్ తన ఆటోలో కూలీలను సాయంత్రం తిరిగి ఇంటికి తీసుకొస్తుండగా సిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుం టపల్లె క్రాసింగ్ వద్ద ప్రమాదవశాత్తు కుక్కలను తప్పించ బోతుండగా ఆటో బోల్తా కొట్టడంతో కట్ల



లచ్చవ్వ(65) అనే కూలీ తీవ్ర గాయా లతో అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాదానికి గురైన ఆటోలో డ్రైవర్ తో సహా ఆరుగురు ప్రయాణిస్తుండగా రేకొండ కనకవ్వతో పాటు పలువురికి స్వల్ప గాయాలయి, త్రుటిలో ప్రాణపాయం తప్పిందని స్థానికులు చెబుతున్నారు. ముదిమాణిక్యం నుండి నిత్యం కూలీలు తీగలగుంట పల్లెకు వెళ్తుంటారు. ఇంటికి తిరిగి వస్తుండగా రోడ్డుపై దాదాపు పది కుక్కలు అడ్డురాగా వాటిని తప్పించబోయే పరిస్థితుల్లో ఆటో ప్రమాదానికి గురైనట్లు ఆటోడ్రైవర్ వెంకట్ వెంకట్ తెలిపారు. సమాచారం తెలుసుకున్న కోహెడ పోలీసులు అక్కడికి చేరుకొని,మృతదేహానికి కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గాయాలైన కూలీలు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**- తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి మానుక ప్రవీణ్**

**సూర్య కోరుట్ల రూరల్**



ఇటీవల అకాల వర్షాలతో పంట నష్టం జరిగిన కోరుట్ల మండల రైతులను వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని, నష్టపోయిన వరి మొక్కజొన్న ధాన్యాన్ని పరిశీలించిన టిడిపి నాయకుడు మానుక ప్రవీణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. నియోజకవర్గం లోని అన్ని మండలాలలో ఇటీవల అకాల వర్షలతో పంటలు తుడిసి మొలకలు వచ్చాయని నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోని, రైతులకు మేలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కోరుట్ల మండలంలోని ఐలాపూర్, చిన్న మెట్పల్లి, ఎకిన్ పూర్, ధర్మారం, గ్రామాలలో మానుక ప్రవీణ్ కుమార్ రైతులను పరామర్శించి, ధైర్యంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా రైతులను ఆదుకొని ఎకరానికి నష్టపోయిన ప్రతి ఒక్క రైతుకు యాబది వేలు చెల్లించాలని అలాగే కుళ్లిపోయిన మక్కలు, వరిని వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతు లేనిదే రాజ్యం లేదు అన్న నినాదం ప్రభుత్వం అమలు చేసి ముఖ్యమంత్రి జిల్లా మంత్రి జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి కోరుట్ల నియోజకవర్గం లోని నష్టపోయిన రైతులందరినీ ఆదుకొని అన్ని విధాలుగా సహకరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మహాదేవ్, శ్రీనివాస్, బాలే మారుతి, విజయ్ కుమార్, యువత నాయకులు సిద్దు, విష్ణు, ఫిరోజ్, అలాగే రైతులు ఏలేటి అన్వేష్, ఏలేటి నారాయణ, వెల్మ సతీష్, ఆర్మూరు, గంగారెడ్డి, నరేష్, స్పర్శ, బాదం లక్ష్మణ్, వెల్మ సంతోష్, గడ్డం రాజారెడ్డి, రెబ్బాష్,ఆదిరెడ్డి, మానుక ప్రవీణ్ కుమార్‌తో రైతులు మమ్ములను ఆదుకోవాలని రైతులు కోరారు.

## హరిత సేనలో మొక్కలు నాటిన రమ్య రాజు

**సూర్య బోయినపల్లి**



శుక్రవారం చిందం రమ తిరుపతి కుమార్తె ఎంగేజ్మెంట్ జరిగిన సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని మొక్క నాటిన రమ్య రాజు. మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో తమ పెళ్లి నిశ్చితార్థం జరిగిన అనంతరం మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ఎంగేజ్ మెంట్ సందర్భంగా మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు ఇలానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని భావితరాల కోసం ప్రతి ఒక్కరు కూడా తమ వంతుగా పర్యావరణానికి తోడ్పడాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కొనయిపల్లి మాజీ సర్పంచ్ సాయిని విజయలక్ష్మి అంజయ్య, చిందం తిరుపతి రమ, మాజీ సర్పంచ్ చిందం రమేష్ జాహ్నవి, కుటుంబ సభ్యులు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత, సీజ్, ఇరువురు రిమాండ్

**- ఎస్సై సిరిసిల్ల అశోక్**

**సూర్య ఇల్లంతకుంట.**

మండలంలోని వల్లంపట్ల గ్రామ శివారు ముస్కపల్లి వాగు నుండి గురువారం రాత్రి సమయంలో అక్రమంగా అనుమతి లేకుండా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టుకొని సీజ్ చేసి ట్రాక్టర్ డ్రైవర్, యజమానులైన కొండిపప్పుల రాజు, కొండికప్పుల ప్రవీణ్‌ల పైకేసు నమోదు చేసి, శుక్రవారం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా వందేమాతరం

**- తల్లీ నీకు వందనం 150 వ వార్షికోత్సవాలు**

**సూర్య,రాయికల్**



“వందే మాతరం” అనే నినాదం భారత స్వాతంత్ర్య సమరానికి ప్రాణం పోసిన నినాదంగా నిలిచిందని, ఈ పదజాలం భారతీయుల హృదయాల్లో దేశభక్తి జ్యోతి రగిలించిందని ఇటిక్యాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో 150 సంవత్సరాల వందే మాతరం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.యు.పి.పి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్,ఉపాధ్యాయులు ఎద్దండి రమేష్,హన్మంతరావు, జియావుద్దీన్, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మొక్కలు నాటిన జగదీష్ వర్ధన్

**సూర్య బోయినపల్లి**



తన జన్మదినం సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆలయం ఆవరణలో జమ్మి మొక్క నాటిన అయ్యప్ప స్వామి మాల ధరించిన కట్ట జగదీష్ వర్ధన్.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా గంగాధర మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో పూజ నిర్వహించి తదనంతరం ఆలయ ఆవరణలో స్వామితో కలిసి ఆలయ ఆవరణలో జమ్మి మొక్క నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా పుట్టిన రోజు సందర్భంగా మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన పర్యావరణ పరిరక్షణలో భాగంగా అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమం చేసుకొని మొక్క నాటడం జరిగింది. ఇలానే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న శ్రీశాంత్ స్వామి అక్షయ్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ కమల్ గౌడ్ పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం తథ్యం

**- ఎల్లారెడ్డి గూడలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు**

**సూర్య బోయినపల్లి**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్‌కి మద్దతుగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు సోమాజిగూడ డివిజన్‌లోని ఎల్లారెడ్డిగూడా కాలనీలో శుక్రవారం ప్రచార కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటి ఇంటికి వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోయినపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణ రెడ్డి, మాజీ డీసీఎంస్ చైర్మన్ ముదుగంటి సురేందర్ రెడ్డి,సెస్ డైరెక్టర్ కొట్టపెల్లి సుధాకర్, సింగిలి విండో చైర్మన్ వేసిరెడ్డి దుర్గ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మి పతి గౌడ్, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగుల కనుకయ్య, మాజీ సర్పంచ్ సంబ లక్ష్మి రాజ్యం, మాజీ ఎంపీటీసీ అక్కేనపల్లి ఉపేందర్, వరాల నర్సింగం,కొలుపుల ప్రవీణ్, దిలీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వందేమాతరం వేడుకలు

**సూర్య,రాయికల్**



వందేమాతర గీతం 150 సంవత్సరాల సందర్భంగా సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, విద్యార్థులు సామూహిక వందేమాతరం గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ మాజీ చైర్మన్ లయన్స్ క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ మోర హనుమాన్లు,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రంజిత్ కుమార్ న్యాయవాది,డిసి లయన్స్ క్లబ్ డయాబెటిక్ డిస్టిక్ కో ఆర్డినేటర్ లయన్ బత్తిని భూమయ్య ఉపాధ్యక్షులు వాసం స్వామి,సభ్యులు దాసరి గంగాధర్,నిమ్మల వెంకట్ రెడ్డి,బొమ్మకంటి నవీన్, వారి పెల్లి శ్రీనివాస్ సాంబారు శ్రీను,ప్రధానోపాధ్యాయులు పొన్నం రమేష్,మండలోజు రవీందర్,అలీ రాజా, తిరుమల,సామల్ల గంగాధర్,వనిత,పారిపెల్లి గంగాధర్, యాస్మిన్,ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో వందేమాతరం 150 సంవత్సరాల ఉత్సవాలు

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశానుసారం వందేమాతరం ఆమోదించబడి నేటికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా క్విజ్, దేశభక్తి పాటలు,”వందేమాతరం గీతం భారత స్వతంత్ర ఉద్యమంలో వహించిన పాత్ర” గురించి విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ జె తిరుపతిరావు, ప్రిన్సిపాల్ జె వేణు గోపాలరావు,విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రగతిలో ఘనంగా సామూహిక వందేమాతరం గీతాలాపన

**సూర్య,రాయికల్**



వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శుక్రవారం రాయికల్ పట్టణంలోని ప్రగతి విద్యా సంస్థలో సామూహిక వందేమాతర గీతాలాపన కార్యక్రమం ఘనంగా జరిగింది. విద్యార్థినులు భరతమాత వేషధారణలో హాజరై,చేతుల్లో త్రివర్ణ పతాకాలను ఊపుతూ దేశభక్తి స్ఫూర్తిని ప్రతిబింబించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ “వందేమాతరం మన జాతీయ గౌరవానికి ప్రతీక. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి, సమైక్యతా భావాలను పెంపొందిస్తాయి” అని అన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## వరి పొలంలోనే... ఆగిన అన్నదాత గుండె..!

**- తుఫాన్ కు నేలకొరిగిన పంటను చూసి రైతు హఠాన్మరణం**

**- గజ సింగవరంలో విషాదఛాయలు**

**సూర్య గంభీరావుపేట**



వరి పొలంలోనే అన్నదాత హఠాన్మరణం చెందిన సంఘటన శుక్రవారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. గంభీరావుపేట మండలం గజ సింగవరం గ్రామానికి చెందిన ధ్యానబోయిన విజ్జయ్య (65) అనే రైతు నేలకొరిగిన పంటను చూసి అన్నదాత గుండె ఆగింది. వివరాలు ఇలా... గ్రామానికి చెందిన విజ్జయ్య ఎకరం పొలంలో వరి నాటు వేశాడు. ఇటీవల వచ్చిన తుఫాను కారణంగా వరి పొలం మొత్తం నేలకోరిగింది. శుక్రవారం వరి కోయడానికి వెళ్లడంతో నేలకొరిగిన వరి పంటను చూసి మనస్తాపం చెంది పొలంలోనే కుప్పకూలిపోయి మృతి చెందాడని మృతుని భార్య లక్ష్మితెలిపారు. విషయం తెలుసుకున్న తహసిల్దార్ మారుతి రెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. రైతు మృతి చెందిన సంఘటనపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని తాసిల్దార్ అన్నారు. మృతుడికి భార్య లక్ష్మి ఇద్దరు కొడుకులు ఇద్దరు కూతుర్లు ఉన్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో మండల కాంగ్రెస్ నాయకులు

**- ప్రభుత్వ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయి - కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ సారయ్య గౌడ్**



**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

జూబ్లీ హిల్స్ కుప్ప ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపిస్తాయని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాల్వ శ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు ఆధ్వర్యంలో గడపగడపకు నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రచారం నిర్వహి స్తున్నారు. పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గాజన వేన



సదయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి సజ్జు, మాజీ సర్పంచ్ ఎండి ఖలీముద్దీన్ , సీనియర్ నాయకులు పింగిలి మల్లారెడ్డి లతో పాటు పలు వురు కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ నియో జకవర్గం లోని సోమాజిగూడ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి గూడా, తావాకల్ నగర్ ,జై ప్రకాష్ నగర్ కాలనీ ,అంబేద్కర్ నగర్, ఇంజనీర్స్ కాలనీ, అలీ నగర్, సైస్ నగర్ ప్రాంతాల్లో ముమ్మరంగా ప్రచారం నిర్వహి స్తున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాట తప్పని మడమ తిప్పని నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక సంక్షేమ అమలు చేయడం జరుగుతుం దన్నారు. అందులో భాగం గా తెల్ల రేషన్ కార్డు లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, పేదలకు సన్నబియ్యం తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు గుర్తు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు పర్యాయాలు అధికా రంలో ఉండి రాష్ట్ర ఖజా నాను దోచుకున్నారని, అది కెసిఆర్ కూతు రు కవిత ద్వారానే తేట తెల్లమైందన్నారు. తెలంగాణ రాష్ట్ర సొమ్మును పందికొక్కుల దోచుకున్నారని ప్రజలకు తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఓటర్లు బడుగు బలహీన వర్గాల అభ్యర్థి నవీన్ యాదవ్ వైపే చూస్తున్నారని ఆయన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఇటీవల రాష్ట్ర మంత్రి పదవి బాధ్యతలు స్వీకరించిన అజారుద్దీన్ ను కలిసి హర్థిక శు భాకాంక్షలు తెలిపారు.వారి వెంట రమేష్, శ్రీకాంత్, సతీష్, హాజీ, శ్రీనివాస్ తదితరులున్నారు.

# జన జాగృతి గీతం వందేమాతరం

**- జాతీయ గేయం వందేమాతరానికి 150 వసంతాలు -మార్కెట్ చైర్మన్ తిరుపతిరెడ్డి. పిఎసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చి జన జాగృతికి దోహదపడిన భారత జాతీయ గేయం వందేమాతరానికి 150 వసంతాలు నిండాయని కాల్వ శ్రీరాంపూర్ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి లు అన్నారు. శు క్రవారం భారత జాతీయ గేయమైన వందేమా తరం గీతానికి 150 సంవత్సరాలు నిండిన సందర్భంగా గీతాలాపన చేస్తూ జాతీయ గీతం పాడుతూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతజాతి బానిసత్వ విముక్తి కలిగించిన జన జాగృతి గీతం వందేమాతరం అని పేర్కొన్నారు. 150 వసంతాలు నిండినప్పటికీ ఇప్పటికీ భారత జాతీయ గౌరవాన్ని ఐక్యతను పెంపొందిస్తున్న బంకించంద్ర చటర్జీ రచించిన ఈ అద్భుతమైన



వందేమాతర గీతం భారతదేశానికి వెన్నెముక లాంటిది అన్నారు. ప్రభుత్వం వందేమాతరం గీతాలాపన ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. భారతదేశ ఆత్మ గౌరవాన్ని పెంపొందిస్తూ దేశభక్తికి శాశ్వత చిహ్నంగా మారిందన్నారు. మన గౌరవం, మన గర్వం ఉమ్మడి గుర్తింపును పెంపొందిస్తూ మనందరిని ఐక్యం చేస్తున్న జాతీయ గీతాన్ని గౌరవించేందుకు దేశభక్తి కృతజ్ఞతకు సమిష్టికి ప్రతీకగా నిలిచిందన్నారు. భారత్ సామాజిక సాంస్కృతిక రాజకీయ మార్పులకు లోనవుతున్న కాలంలో జాతీయ గుర్తింపు భావన ,వలస పాలనపై ప్రతిఘటన పెరుగుతున్న కాలంలో వందేమాతరం మాతృభూమి బలాన్ని శ్రేయస్సును దైవత్వాన్ని పెంచుతూ భారతదేశానికి గొప్ప ప్రతీకగా మారిందన్నారు. దేశ ప్రజలందరూ ఈ జాతీయ గీతాలాపనలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీష అనిల్, మాజీ సర్పంచులు ఆడేపు శ్రీదేవి రాజు, మాదాసు సతీష్, మార్కెట్ డైరెక్టర్ ఏనగంటి రవి, నాయకులు తాండ్ర సురేష్, ఐకెపి సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కరాటే మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య

**- హీరో సుమన్ చేతుల మీదుగా ఘన సన్మానం**

**- జాతీయస్థాయిలో కరాటే లో విద్యార్థులను ప్రోత్సహిస్తున్న ఐలయ్య**

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన డాక్టర్ బొల్లి ఐలయ్య విద్యార్థులను కరాటేలో ప్రోత్సహి స్తూ జాతీయస్థాయిలో రాణిస్తున్న తరుణంలో ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా శుక్రవారం ఘనం గా సన్మానం జరిగింది.కరాటే గ్రాండ్ మాస్టర్ డాక్టర్ బొల్లి ఐలయ్య ముదిరాజ్ కు హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం చాలా సంతోషంగా ఉందని వారి అభిమానులు చెబుతున్నారు.కరీంనగర్ అంబే ద్కర్ స్టేడియం ఇండోర్ స్టేడియంలో నేషనల్ లెవెల్ కరాటే టోర్నమెంట్ విజయవంతంగా జరగడంలో ఐలయ్య ముఖ్య పాత్ర పోషించారు.ఈ టోర్నమెంట్ కు ముఖ్యఅతిథిగా సినీస్టార్ సుమన్ చీఫ్ గెస్ట్ గా కరీంనగర్ కు హాజరయ్యారు.ఎంతోమంది విద్యార్థు లకు కరాటే నేర్పి వారిని జాతీయ స్థాయిలో రాణించేలా ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని,ప్రముఖ హీరో సుమన్ చేతుల మీదుగా సన్మానం జరగడం ఎంతో సంతోషంగా ఉందని వారి అభిమానులు,సన్నిహితులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తు న్నారు.ఈ టోర్నమెంట్ లో టోర్నమె ంట్ ఆర్గనైజర్లుగా శ్రీనివాస్, ప్రవీణ్, వసంత్ కుమార్, రాజిరెడ్డి,సురభి వేణుగోపాల్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి మండ లానికి చెందిన కరాటే మాస్టర్లు బండారుపల్లి రమేష్,దెంచనోజు భానుతేజ, నాయకపు రవితేజ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కమాన్ పూర్, రామగిరి మండలాల్లో ఘనంగా వందేమాతర గీతాలాపన

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాల యం ఆవరణలో శుక్రవారం వందేమాతర గీతాలాపన 150 సంవత్సరాల కాలం పూర్తయిన సందర్భంగా ఎంపిడిఓ సాధినేని ప్రియాంక, ఎఎంసి చైర్మన్ రాజు,




పిఎసిసి అధ్యక్షుడు భాస్కర్ రావు, తహసీల్దార్ ముస్త్యాల వాసంతి ఘనంగా నిర్వహించారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో...లయన్స్ క్లబ్ కో-ఆర్డినేటర్, బీజేపీ ఎంపిటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి యాదవ్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి,క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్, ప్రగతి విద్యాసంస్థల చైర్మన్,క్లబ్ కార్యదర్శి అబు కేశవరెడ్డి, వాణి స్కూల్ పి.టి. తిరుపతి, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ బర్ల శ్రీనివాస్, మెరుగు శ్రీకాంత్, రంజిత్, రవీందర్, దేవదాసు, కోటి తదితరులు పాల్గొన్నారు. జేఎన్టీయూ లో...సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో సామూ హికంగా వందేమాతర గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.విష్ణువర్ధన్, పిడి పింగిళి కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో...బీజేపీ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు కందుల రమేష్ పట్టణ అధ్యక్షుడు చితురాల శివకుమార్, గసిరెడ్డి నాగరాజు కృష్ణకర్, గుమ్మడి ప్రసాద్, సందవేన కుమార్ ,ముస్కె మల్లేష్, సనత్ అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

## నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

**- ఎంపీడీవో ప్రేమ్ సాగర్ రావు**

**సూర్య పెగడపల్లి**



నాటిన ప్రతి ఒక్కరు సంరక్షిం చాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో ప్రేమ్సాగర్ రావు అన్నారు. మండలంలోని రాజారాం పల్లి కీచులాటపల్లి, ఎల్లాపూర్ గ్రామాల్లోని పల్లె ప్రకృతి వనాలు, నర్సరీలను, వరి కొను గోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నర్సరీలో ఉన్న మొక్కలను సంరక్షించి వాటికి ఎదుగుదలకు కృషి చేయాల న్నారు. మొక్కల సంరక్షణ బాధ్యత గురించి క్షేత్ర సహాయకు లకు పలు సూచనలు చేశారు. వడ్లు కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బంది లేకుండా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమ ంలో ఎంపీ ఓ శశికుమార్ రెడ్డి, ఏపీఓ అనిల్, టి ఏ నాని గ్రామపంచా యతీ కార్యద ర్శులు నరేందర్, డి శ్రీనివాస్ క్షేత్ర సహాయకులు మల్లేశం లక్ష్మి కారోబార్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజశేఖర్ గౌడ్ కుటుంబానికి కనకం వంశీ కిరణ్ పరామర్శ

**సూర్య కొత్తపల్లి**



కరీంనగర్ జిల్లా కేంద్రంలోని సీతారాం పూర్ లో జర్నలిస్ట్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ , కుటుం బానికి ఇటీవల వారి నాన్న గారు మరణించగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకం వంశీ కిరణ్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మీసాల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి లో మూడవ ర్యాంక్ సాధించిన అర్పపెల్లి విద్యార్థిని

**సూర్య సారంగపూర్**



సారంగాపూర్ మండలంలోని అర్పపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న ఆయేషా బేగం వ్యాసరచన పోటీల్లో రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంకు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్యుత రెడ్డి, ఉపాధ్యాయులు రాజనర్సయ్య తెలిపారు. పాఠశాలలో ఇంగ్లీషు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న రాజన ర్సయ్య ఆధ్వర్యంలో ఆయేషా బేగం వికసిత్ భారత్ మహిళా సాధికారత అనే అంశంపై రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ నగరంలోని తెలంగాణ రూరల్ డెవలప్మెంట్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం సాధించినట్లు ఉపాధ్యాయులు రాజ నర్స య్య పేర్కొన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి జిల్లాకు ఒకరు చొప్పున ప్రాతినిధ్యం వహించగా జగిత్యాల జిల్లా నుండి ఆయేషా బేగం రాష్ట్రస్థాయి పోటీల్లో ఒక్కరే పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల నిర్వాహకులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఆయేషా బేగం కు మెమొంటో తోపాటు ప్రశంస పత్రం అందుకున్నట్లు ఉపాధ్యాయులు రాజనర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని అయేషా బేగం ను పాఠశాల సిబ్బం దితోపాటు మాజీ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు అభినందించారు.

## చేపలు పడుతూ యువకుడు మృతి

**సూర్య ఇబ్రహీంపట్నం**



మామడ మండలం పోన్కల్ గ్రామానికి చెందిన పల్లికొం డ సిద్దార్థ (18) చేపలు పడుతూ ప్రమాదవశాత్తూ సదర్ మట్ ప్రాజెక్టు నీటిలో పడి మృతి చెందాడు. గురువారం మధ్యాహ్నం మూలరాంపూర్ శివారులోని గేట్ నెంబర్ 52 వద్ద వలతో చేపలు పడుతుండగా ముందుకు జారి పడిన సిద్దార్థ తలకు తీవ్రమైన గాయం కావడంతో నీటిలో మునిగి చనిపోయినట్లు పోలీసులు తెలిపారు.మృతుడి తండ్రి పల్లికొండ గంగన్న ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఇబ్రహీంపట్నం ఎస్సై తెలిపారు.

# సీనియర్ ఉపాధ్యాయులకి ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి (టెట్) మినహాయింపు ఇవ్వాలి

## - యూటీఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధానకార్యదర్శి పరకాల రవీందర్

**సూర్య, ఇల్లంతకుంట**

సీనియర్ ఉపాధ్యాయులకి ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండీ టెట్ మినహాయింపు ఇస్తూ, మోడల్ స్కూల్, కెజిబివి ఉపాధ్యాయుల సమస్యలు, సమ్మెకాలపు జీతాలు చెల్లించాలని, గురుకులాల టైం టేబుల్ సంవరించాలని, ఫెండింగ్ లో వున్న 5 డిఏ లను ప్రకటించి, పిఆర్సీ ని 2023 జులై మాసం నుండీ అమలు చేయాలని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పరకాల రవీందర్, జంగిటి రాజులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో టి ఏస్ యూటిఎఫ్ సంఘం లో సభ్యత్వం నమోదు కార్యక్రమంలో భాగాంగా రహీం ఖాన్ పేట మోడల్ స్కూల్ లో నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి పర్కాల రవిందర్, జంగిటి రాజు లు



మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, ముఖ్యంగా ఉపాధ్యాయులు టెట్ గురించి ఆందోళన చెందుతున్నారని విద్యాహక్కు చట్టం అమలకు ముందు ఎన్సిటిఈ నిబంధనలు 23.08.2010 కంటే ముందే నియామకమైన సీనియర్ ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలన్నారు. పెండింగ్ లో ఉన్న5 డీఏ లను వెంటనే విడుదల చేయాలని, 2023 జూలై నుండి పీఆర్సి అమలు చేయాలని, సీపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, పెండింగ్ లో ఉన్న బిల్లులన్నింటిని క్లియర్ చేయాలని, రిటైర్డ్ ఉద్యోగ ఉపాధ్యాయుల బిల్లులన్నింటిని తక్షణమే విడుదల చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయల వేతనాలు 010 కింద చెల్లించాలని, గురుకుల పాఠశాలల టైంటేబుల్‌ని సవరించాలని, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్లకు మోడల్ స్కూల్ హాస్టల్ ల నిర్వహణ నుండి మినహాయింపు ఇవ్వాలని అలాగే రెగ్యులర్ స్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బెజగం సురేష్, జిల్లా కార్యదర్శి కోటగిరి లక్ష్మణ్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు లైవ్ సర్టిఫికెట్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోండి

**- అధికార ప్రతినిధి బి. సుదర్శనం**

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు ఈ నెల 10, 11వ తేదీల్లో రెండు రోజుల పాటు స్థానిక సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో నిర్వహిస్తున్న పెన్షనర్ల లైవ్ సర్టిఫికెట్ (డి ఎల్ సి) సమర్పించే క్యాంపు ను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా అధికార ప్రతినిధి బి. సుదర్శనం శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అనారోగ్యంతో రిటైర్డ్ డిఎస్పీ గడ్డం రామస్వామి మృతి

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ గడ్డం రామస్వామి అనారోగ్య కారణాల వలన తుదిశ్వాస విడిచారు. ఈ విషయాన్ని తెలుసుకున్న వీణవంక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆవుల తిరుపతి వెంటనే గడ్డం రామస్వామి స్వగృహానికి చేరుకున్నారు. అక్కడ ఆయన పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం రామస్వామి కుటుంబ సభ్యుల ను పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పోలీస్ శాఖలో ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

## సైబర్ నేరాలపై రైతులకు అవగాహన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం నిజామాబాద్ లోని ధాన్యం కోనుగోలు కేంద్రాల్లో రైతులకు సైబర్ నేరాలపై ఎస్సై ప్రశాంత్ రెడ్డి శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు పంటలు అమ్మిన తర్వాత వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్న సమయంలో సైబర్ నేరగాళ్లకు బలికాకుండా రైతులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాట్సాప్ గ్రూప్‌లలో వచ్చే ఏపీకె ఫైళ్లను డౌన్‌లోడ్ చేయరాదని, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని, అలాగే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయరాదని రైతులకు సూచించారు. అదేవిధంగా డయల్ 100 సేవలు, రోడ్డు ప్రమాదాల నివారణ, మరియు శాంతి భద్రతల సమస్యల పరిష్కారం గురించి వివరించారు. ఎవైనా సమస్యలు ఉన్నా మధ్యవర్తులు అవసరం లేకుండా నేరుగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని ఎస్.ఐ. ప్రశాంత్ రెడ్డి తెలిపారు.

## జిల్లా బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గా నల్లవెల్లి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా బీసీ సంఘం జేఏసి వర్కింగ్ చైర్మన్‌గా నల్లవెల్లి శంకర్‌ను నియమించారు. కమాన్ పూర్ మండల కేంద్రంకు చెందిన ఈయన సేవలను గుర్తించి వర్కింగ్ చైర్మన్‌గా నియమించారు. శంకర్‌ను బీసీ జేఏసీ రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఆర్.కృష్ణయ్య, వర్కింగ్ చైర్మన్ జాజుల శ్రీనివాస్ గౌడ్, చైర్మన్ దాస సురేష్, జిల్లా బీసీ జేఏసీ చైర్మన్ దాసరి ఉషలు నియమించారు. తనవంతుగా బిసిల సంక్షేమం కోసం కృషి చేస్తానని తెలిపారు.

## కరీంపేటలో కోతుల దాడి

**- వృద్ధురాలికి తీవ్ర గాయాలు**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం కరీంపేట గ్రామంలో కోతుల గుంపు ఒక వృద్ధురాలి పై దాడి చేసిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. గ్రామానికి చెందిన సంబు ఐలమ్మ (70) గురువారం రాత్రి ఇంటి ముందు కూర్చుని ఉండగా, ఆకస్మాత్తుగా కోతుల గుంపు ఆమెపై దూకి గాయపరిచాయి. ఆమె అరుపులు విని కుటుంబ సభ్యులు బయటకు వచ్చి కోతులను తరిమివేయగా గాయాల తీవ్రత ఎక్కువగా ఉండడంతో ఐలమ్మను వెంటనే కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

## డైరెక్ట్ సెల్లింగ్ తో యువతకు స్వయం ఉపాధి

**సూర్య కరీంనగర్**



డైరెక్ట్ సెల్లింగ్‌తో యువతకు స్వయం ఉపాధి పొందవచ్చని ఎనాజిక్ కంగన్ వాటర్ ఇండిపెండెంట్ డిస్ట్రిబ్యూటర్లు అన్నవేని రమేష్, జాప సతీష్ రెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్ట్ సెల్లింగ్ మార్కెట్ తో యువత స్వయం ఉపాధిని పొందవచ్చని తెలిపారు. ఎనాజిక్ కంపెనీ కి సంబంధించిన కంగన్ వాటర్ తో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో నీరు కలుషితం అయిందని తెలిపారు. కంగన్ వాటర్ మనిషి ఆరోగ్యాన్ని కాపాడడంలో కీలకపాత్ర వహిస్తుందని వివరించారు. కంపెనీ స్థాపించి 51 సంవత్సరాలు అవుతుందని తెలిపారు. ఆర్థికంగా ఎదిగేందుకు, ఆరోగ్యంగా ఉండేందుకు డైరెక్ట్ సెల్లింగ్ లో కంగన్ వాటర్ బిజినెస్ ఎంతగానో దోహదం చేస్తుందని పేర్కొన్నారు. కరీంనగర్ జిల్లా ప్రజలకు మరింతగా చేరువ అయ్యేందుకు ఇక్కడ కస్టమర్లకు సర్వీస్ ప్రకారంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా, మెరుగైన సేవలు అందించేందుకు ఆఫీసును ప్రారంభించినట్లు వారు చెప్పారు. ప్రస్తుతమున్న తరుణంలో యువతకు ఒక్క సువర్ణ అవకాశం ఎనాజిక్ కంగెన్ వాటర్ బిజినెస్ అని వారు సూచించారు.

## గవర్నర్‌చే గోల్డ్ మెడల్ అందుకున్న కమాన్ పూర్ విద్యార్థిని

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన సమ్రీన్ ఖాతూన్ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ చేతులమీదుగా శుక్రవారం గోల్డ్ మెడల్ అందుకున్నారు. కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన వ్యాపారి రఫీక్ అహ్మద్ ఖాన్ కూతురు శాతవాహన యూనివర్సిటీలో ఉర్దూ మీడియం పట్టా సాధించారు. శాతవాహన పట్టభద్రుల స్నాతకోత్సవం సందర్భంగా కరీంనగర్ లో జరిగిన కార్యక్రమంలో జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సమ్రీన్ ఉర్దూ మీడియం ఎంఏ లో 80 శాతం మార్కులతో ఉర్దూ మీడియంలో టాపర్‌గా నిలిచారు దీంతో ఆమెను గవర్నర్ చేతుల మీదుగా సన్మానించి గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంస పత్రాన్ని అందజేశారు. ఆమె గోల్డ్ మెడల్ సాధించడం పట్ల ముస్లిం మైనార్టీ నాయకులు షౌకత్ ఖాన్, ఇమామ్, లల్లు, వసీం ఖాన్, మతిన్ ఖాన్, కే ఉపేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు మండల స్థాయి క్విజ్ పోటీలు

**సూర్య, ఇల్లంతకుంట**



ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు క్విజ్ పోటీలను శుక్రవారం నిర్వహించారు. టిఏస్‌ఏటి, టి ఏస్ జి హెచ్ ఎం ఏ లు కలిసి నిర్వహించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పెద్ద లింగాపూర్ ఉన్నత పాఠశాల కు చెందిన జి. విగ్నేష్ క్విజ్ లో కె.నితిన్ ఉపన్యాసంలో కందికట్కూర్ పాఠశాలకు చెందిన బి. శ్రీచందన ప్రథమ బహుమతి సాధించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సిహెచ్.శ్రీనివాస్ గౌడ్, ప్రధానోపాధ్యాయులు బి.తిరుపతి, ఉపాధ్యాయులు రాజకుమార్ రమేశ్‌లు, విద్యార్థులు పాల్గొన్నారు

## హైస్కూల్లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య, ఇల్లంతకుంట**



విద్యార్థులను శాస్త్ర విజ్ఞానం పట్ల ఆకర్షితులను చేసి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే క్రమంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి ఏటా నిర్వహించే చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ -2025 సంవత్సరంనకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇల్లంతకుంట హై స్కూల్ లో మండల విద్యాధికారి.సి.హెచ్. శ్రీనివాస్, స్థానిక స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. ప్రేమలత లు కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఈ పరీక్ష అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లోని 8 ,9,10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల స్థాయిలో ఈ నెల 7 న నిర్వహించడం జరుగుతుందని, ఆయా పాఠశాలల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను ఈ నెల 21న మండల స్థాయిలో జరిగే పోటీలకు పంపించడం జరుగుతుందన్నారు. మండలంలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను 28 న జిల్లా స్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎన్నుకోబడతారని తెలిపారు. జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభను గాంచిన వారిని రాష్ట్రస్థాయిలో నిర్వహించే పరీక్షకు ఎన్నిక కావడం జరుగుతుంది. విద్యార్థులు అవకాశాన్ని అన్ని పాఠశాలల విద్యార్థులు వినియోగించుకొని చెకుముకి సైన్స్ ప్రతిభ పోటీలను విజయవంతం చేయాలనికోరారు. చెకుముకి సైన్స్ టెస్ట్ మండల కన్వీనర్ వి.మహేష్ చంద్ర, కో కన్వీనర్ పి. అనిల్ కుమార్ లు వున్నారు.

## వందేమాతరం గేయానికి నేటితో 150 ఏళ్లు

**- సేకరణమూడపల్లి శ్రీనివాస్**

**సూర్య రామడుగు**



మాణిక్ బానిస సంకెళ్ళ నుంచి విముక్తి కొరకు మన దేశం ఈ గీతం ద్వారా భారతీయులలో చైతన్యము నింపి భారతీయులను ఏకతాటిపై నిలిపి ఆ స్వతంత్ర పోరాటంలో వందేమాతరం ఒక స్ఫూర్తి గీతంగా మారింది. భారతీయులలో చైతన్యం నింపి బ్రిటిష్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి వందేమాతరం నినాదంతో పిల్లలు పెద్దలు యువతలు మహిళలు అంతా ఈ గేయం నినాదంతో బ్రిటిష్ వారిపై పోరాడి నారు. 1875 నవంబర్ 7న గీతమే భారతీయ గేయం బంకించంద్ర చటర్జీ రచించిన ఆనంద్ మట్ నవల లోనిది. భారతీయులు విప్లవ గీతంగా గానం చేశారు. 1896 జాతీయ కాంగ్రెస్ మహాసభలో ఆలపించారు.

## అకాల వర్షానికి నష్టపోయిన రైతన్నలకు వెంటనే నష్టపరిహారం అందించాలి

**సూర్య కోనరావుపేట**



అకాల వర్షాలతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం 50 వేలు చెల్లించాలని బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్ కార్ బాలాజీ డిమాండ్ చేశారు. శుక్రవారం కోనరావుపేటమండల కేంద్రం లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వంఅభివృద్ధిని విస్మరించి ప్రజల కష్టాలను గాలికొదిలేసిందని మండిపడ్డారు. జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం తప్ప ,అకాల వర్షాలతో నష్టపోయిన కోనరావుపేట రైతుల సమస్యలు పట్టవా అని ప్రశ్నించారు. అకాల వర్షాల వల్ల పూర్తిగా పంట నష్టపోయిన రైతులకు 50 వేల నష్టపరిహారం తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కస్థానిక నాయకులు జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారం పై దృష్టి సారించడం మానుకొని కోనరావుపేట మండలంలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. ప్రజాప్రభుత్వం అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు అభివృద్ధిని విస్మరిస్తే బిజెపి పార్టీ తరఫున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జింక వెంకట్,ముష్టం శ్రీనివాస్, కదర్ల వికాస్ ,చల్ల జితేందర్ రెడ్డి, మల్లబోయిన విజయ్ పాల్గొన్నారు.